

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్వాకం వల్లే పోలవరం పదేళ్ళు ఆలస్యమైంది. 2004 నుంచి 2014 వరకు కేవలం 5 శాతం పనులు మాత్రమే జరిగాయి. రాష్ట్రానికి వరమైన పోలవరం ప్రాజెక్టు... 2004 నుంచి పాలకుల నిర్వాకం వల్ల రెండు సార్లు బలైంది. 2004లో పోలవరం టెండర్లు మధుకాన్, శీనయ్య సంస్థలకు దక్కితే కక్ష సాధింపు చర్యలతో పనులు రద్దు చేశారు. హెడ్ వర్కును నిర్లక్ష్యం చేసి కమీషన్ల కోసం కాలువ పనులపై దృష్టి పెట్టారు. - చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

యువగళం
జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2354.1** కి.మీ.

7-8-2023 నడిచిన దూరం: **10.7** కి.మీ.

# పోలవరం ఎత్తుని నాలుగున్నర మీటర్లు ఎందుకు తగ్గిస్తున్నావు జగన్‌రెడ్డి?





- పనులతీరుని మూడు గంటలపాటు పరిశీలించిన చంద్రబాబు
- ముఖ్యమంత్రికి సెల్ఫీ ఛాలెంజ్
- జగన్‌రెడ్డి విధ్వంసాన్ని చరిత్ర క్షమించదు

పోలవరం: రాష్ట్రానికి జీవనాడి పోలవరాన్ని అతి తక్కువ కాలంలో నిర్మించాలన్న కలతో అహర్నిశలు ఐదేళ్లపాటు కృషి చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిన్న ఆ ప్రాజెక్ట్‌ను మూడు గంటలపాటు సందర్శించి నేటి పరిస్థితిపై తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. ప్రాజెక్ట్ ప్రాంతంలో విలేకరులతో మాట్లాడుతూ పోలవరం విధ్వంసానికి కారణమైన జగన్‌రెడ్డిని చరిత్ర క్షమించదన్నారు.

పోలవరం రాష్ట్రానికి లైఫ్‌లైన్ అన్న ఆయన అది దెబ్బతింటే వీళ్లకు బాధ్యత లేదన్నారు. బాధ్యతారాహిత్యంతో రాష్ట్రానికి జీవం లేకుండా చేశారని, జరిగింది దాచి పెట్టి అబద్ధాలు చెప్పకుండా. ఇప్పటికైనా వాస్తవాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. పాలకులు వాస్తవాలు ఎంత దాస్తే అంత నష్టం జరుగుతుంది తప్ప ఎవరికీ ఉపయో గంలేదన్నారు. సముద్రంలోకి పోయే వృధా నీటిని ఒడిసిపట్టి, రాష్ట్ర మంతా పారించి పైర్లకు జీవం పోయాలని మేం భావిస్తే, ప్రాజెక్టునే నిర్జీవంగా మార్చారన్నారు.

వీళ్లు వచ్చాక 22లక్షల క్యూసెక్కుల వరద వస్తే, దాన్ని నియంత్రించలేక నీటిని నిర్మాణాలపైకి వదిలేశారని, సుడిగుండంలా ఏర్పడిన నీటి ప్రవాహా నికి డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని, మొత్తం నీటి ప్రవాహ దశే మారిపోయిందన్నారు.

- మిగతా 2లో..

లోపలి పేజీల్లో..
అన్ని నదుల అనుసంధానంతో తెలుగుజాతి ప్రగతే నా లక్ష్యం 4
పెద్దిరెడ్డి కుటుంబానిదే క్రిమినల్ చరిత్ర 6
పుంగనూరు ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి 13
చేనేతలను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం 13
విద్యుత్ ఉద్యోగులపై ఉక్కుపాదంతో భారీ మూల్యం చెల్లించుకుంటారు 14
లోక్ సభకి తిరిగి రాహుల్ గాంధీ 20

జగన్ పనిఅయిపోయింది...

# అందుకే బంద్‌కి పిలుపు!



7

- ప్రాజెక్టులు కట్టడం చేతగాక ప్రతిపక్షనేతపై దాడులా?
- సీబీఎన్ అంటే హై వోల్టేజ్.. ముట్టుకుంటే మాడిమసైపోతావ్
- రిషాంత్ రెడ్డికి సరదా ఉంటే వైసీపీ కండువా కప్పుకోవాలి
- రెడ్ బుక్‌లో మొదటి పేరు చిత్తూరు ఎస్పీ రిషాంత్ రెడ్డిదే
- మాచర్లలో పెచ్చురిల్లిపోతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి ఆగడాలు
- టీడీపీ కేడర్‌ను వేధిస్తున్న పిన్నెల్లికి భయాన్ని చూపిస్తా
- కారంపూడి బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారాలోకేష్

## భూమ్యాకాశాలే హద్దులుగా వికసిస్తున్న అక్రమ 'రోజా' పుష్పం

- తానిచ్చిన చెక్కులు బౌన్స్ అయిన నాటి పరిస్థితి
- 17 విలాసవంతమైన విల్లాలు, పలు లగ్జరీ కార్లు నేటి స్థితి
- మధ్యలో ఏం జరిగింది?
- పంచ్ డైలాగులతో జగన్ మెప్పుతో మంత్రి పదవి
- అక్రమార్జన వరదలై పారుతోంది



11

నా జీవితం

# పేదలకు అంకితం

- పేద వాళ్ల జీవితాలు మార్చే వరకు విశ్రమించను
- దేవరపల్లిలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రోడ్ షో

5



గగన లోకాలకు

# గద్దర్

10

# పోలవరం ఎత్తుని నాలుగున్నర మీటర్లు
# ఎందుకు తగ్గిస్తున్నావు జగన్‌రెడ్డి?

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ కొత్తది నిర్మిస్తారా.. లేక రిపేర్లు చేస్తారా అన్న అయన రిపేర్ చేయాలంటే 85 మీటర్ల లోతుకి వెళ్లాలని నిర్మాణసంస్థ బావర్ కంపెనీ చెబుతోందన్నారు. అక్కడి నుంచి చేసే రిపేర్లు మీరు సక్రమంగా చేస్తారో లేదో తెలియదన్న సందేహం సదరు సంస్థకు ఉందని, ప్రభుత్వం చేసేదానికి తాము గ్యారంటీ ఇవ్వలేమంటున్నారని చెప్పారు. మొత్తంగా రూ.400 కోట్లతో చేసిన నిర్మాణానికి ఈ ప్రభుత్వం గ్యారంటీ లేకుండా చేసిందన్నారు. కొత్తడయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి కేంద్రం ఒప్పుకోవాల్సి ఉందని, అలానే కాంట్రాక్ట్ సంస్థ ముందుకురావాలని, దానిపై ఈ ప్రభుత్వానికే స్పష్టత లేదన్నారు.



ఇప్పుడు జరిగిన నష్టంతో 41.15 మీటర్ల ఎత్తులో కట్టినా, 45.74 మీటర్ల ఎత్తులో కట్టినా ఉపయోగంలేదని, ముఖ్యమంత్రి ఎక్కడో ఉండి కూనిరాగాలు తీయకుండా, ఇక్కడి కొచ్చి సమాధానం చెప్పాలన్నారు 60,. 70 టీఎంసీలు మాత్రమే నీకు నిల్వ చేస్తానంటున్న జగన్‌రెడ్డి, దానివల్ల ఎవరికి ఉపయోగమో చెప్పాలన్నారు. 194 టీఎంసీల సామర్థ్యాన్ని అంత తగ్గిస్తే రాష్ట్రానికి ఏం ఉపయోగం ఉంటుందన్నారు.

### జగన్ రెడ్డి తప్పిదాలు.. చేతగానితనం... పిచ్చిచేష్టలతో ప్రాజెక్ట్ నాశనమైంది

ఇది చాలా సున్నితమైన ప్రాజెక్ట్ అన్న బాబు, మొత్తం పైన అంతా అడవులేనని, అడవుల్లో పడే వర్షపునీరు అంతా ఇక్కడికే చేరుతుందని, అలాంటి ప్రాజెక్టుని ఇలా చేస్తే ఉభయగోదావరి జిల్లాల పరిస్థితి ఏమిటనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టక రమన్నారు. జగన్‌రెడ్డి తప్పిదాలు,నేతగానితనం, పిచ్చిచేష్టలతో ప్రాజెక్టే నాశనమైందన్నారు. నిన్నటి వరకు పోలవరాన్ని వరంగా అనుకుంటే, ఈ ముఖ్యమంత్రి తనచర్యలతో దాన్ని శాపంగా మార్చాడన్నారు. ప్రాజెక్ట్ చూడటానికివస్తే అధికారులు చూపించడంలేదన్న అయన తనకు ప్రాజెక్ట్ నిర్మాణంపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రాజెక్ట్ ఎత్తుని 41.15 మీటర్లకు ఎత్తు తగ్గించాలనే ఆలోచన ఈ ముఖ్యమంత్రికి ఎందుకు వచ్చిందని బాబు ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రమే డబ్బులివ్వాలని, ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో నిర్వాసితులకు ఎన్నిఇళ్లు కట్టి... ఎంత పరిహారం ఇచ్చింది... ఎంత భూమి సేకరించి, ఎంత మందికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చిందో చెప్పాలన్నారు. ఈ రోజు తాను వస్తున్నానని తెలిసి హడావిడిగా కొంతమందికి ఆర్ అండ్ ఆర్ ఇచ్చారని బాబు చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ఎందుకు ప్రకటించానో, ఇప్పటికైనా ప్రజలు అర్థంచేసుకోవా లన్నారు.

### ఎకరాకు రూ.19 లక్షలు ఇస్తానన్నాడు.. ఇప్పుడు దానిపై మాట్లాడడు

ల్యాండ్ అక్విజేషన్, ఆర్ అండ్ ఆర్, ఇళ్ల నిర్మాణానికే రఫ్‌గా రూ.26వేల కోట్ల ఖర్చు అవుతుందని,మరి జగన్‌రెడ్డి రూ.20 వేలకోట్లతో ఎలా పూర్తవుతుందని చెబుతున్నాడన్నారు. ఎకరాకు 19లక్షల పరిహారం ఇస్తానన్నప్పుడు ఎంత అవుతుందో తెలియకుండానే జగన్ చెప్పాడా అన్నారు. జగన్‌ను నమ్మిన బాధితులకు ఇప్పుడు ఏడుపే మిగిలిందన్నారు. వారంతా ముక్తకంఠంతో ఒకటే అంటున్నారని... 41.15 మీటర్లకు ఇక్కడుండే వారుఎవరూ ఒప్పుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి తనతో వస్తే అన్ని ఊళ్లకు వెళ్లి వాళ్లనే అడిగితే వారే ఇతనికి చెప్పాల్సిన పద్ధతిలో సమాధానం చెబుతారన్నారు.

ఈ ప్రభుత్వం చేతగాని, అసమర్థ, దద్దమ్మ ప్రభుత్వమన్న చంద్రబాబు, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికే వీళ్లకు నచ్చినట్లు చేస్తున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. విభజన చట్టంలో పెట్టిన ప్రాజెక్టుని, 72 శాతం పూర్తయిన ప్రాజెక్టుని నాలుగేళ్లలో పూర్తిచేయలేక పోయారన్నారు. తానుప్రాజెక్ట్ పరిశీలిస్తుంటే, ఎక్కడా ఎలాంటి పనులు జరుగుతున్నట్లు కనిపించలేదన్నారు. కనీసం సమాధానం చెప్పడానికి కూడా ఎవరూ లేకుండా పోయార న్నారు.

టీడీపీప్రభుత్వం ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టినప్పుడు, జగన్‌రెడ్డి, అతని పార్టీ వాళ్లు అడ్డుకోవడానికి చాలా చేశారన్న చంద్రబాబు, నిర్వాసితుల్ని రెచ్చగొట్టి, వాళ్ల మనుషులతో కోర్టుల్లో కేసులు వేయించారన్నారు.అయినా మొండిగా అన్నిఅడ్డంకులు అధిగమించి మొత్తం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని 72 శాతం పూర్తిచేశామన్నారు.

### ప్రాజెక్ట్ పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి

ఇప్పుడు ఇక్కడి పరిస్థితి చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయన్న చంద్రబాబు, ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలి.. రాష్ట్రం బాగుండాలనే తపనతో పనులు చేయించిన తాను, ఈ క్షణంలో నిస్సహాయుడిగా మిగిలిపోయానన్నారు. ఏం చెప్పినా ఒక నాయకుడిగా కచ్చితంగా చెప్పాలని, కమిట్ మెంట్‌తో చెప్పాలన్నారు. తనకు మోరల్ రెస్పాన్స్ బులిటీ ఉంది కాబట్టే తెలంగాణలోని 7 ముంపు మండలాలను ఏపీలో కలపాలని పట్టుబట్టానన్నారు. భవిష్యత్‌లో పోలవరం జిల్లా ఏర్పాటుచేసి, ముంపు బాధితుల్ని అన్నివిధాలా ఆదుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఒక అనిశ్చిత పరిస్థితి సృష్టించిందన్నఅయన వరద నీటిని నియంత్రించడానికి ఏంచేయాలో తెలియని స్థితిలో పాలకులు ఉండటం దురదృష్టకరమన్నారు. వరదనీటికి దెబ్బతిన్నది డయాఫ్రమ్ వాల్ అయితే.. అప్పర్ కాపర్ డ్యామ్ దెబ్బతిన్నది అనడం బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని, చేతగాకపోతే దద్దమ్మలని ఒప్పుకోవాలిగానీ ప్రశ్నించేతమపై నిందలేయడం ఏమిటని బాబు ఆగ్రహంవ్యక్తం చేశారు. 2019మే లో అధికారంలోకి వచ్చిన వీళ్లు.. 2020 సెప్టెంబర్లో వరద వచ్చే వరకు, సంవత్సరం మూడునెలలు ఏంచేశారన్నారు? పనులు చేయకుండా అప్పుడు కథలు చెప్పారని, ఇప్పుడూ అవే చెబుతున్నారన్నారు. వినేవాళ్లకు అయితే సమాధానం చెప్పొచ్చని, మూరు?లకు, వితండ వాదం చేసేవారికి ఏం చెబుతామని, ఇప్పుడు మాట్లాడిన దానికి సమాధానం చెప్పకుండా రేపు ఊరికే రంకె లేస్తారని చంద్రబాబు మండిపడ్డారు.

## ఉమ్మడి పశ్చిమగోదావరిలో ప్రాజెక్టుల విధ్వంసం

రాష్ట్రంలో సాగునీటిప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించిన చంద్రబాబు నాయుడు నిన్న పట్టిసీమను సందర్శించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించి నాటి-నేటి పరిస్థితుల్ని వివరించారు.




### పట్టిసీమ ఎత్తిపోతల పథకం...

పట్టిసీమను 2016లో ప్రారంభించి, రూ.1655.90 కోట్లతో పూర్తిచేసి, కృష్ణాడెల్టాకు గోదావరి నీళ్లు అందించినట్టు చంద్రబాబు చెప్పారు. పట్టిసీమ నిర్వహణ కోసం రూ.390కోట్లు కేటాయించిన ఈ ప్రభుత్వం ఆ నిధుల్ని కూడా సక్రమంగా వినియోగించలేదన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్లో నీటినిల్వపై శ్రద్ధపెట్టలేదని, దాంతో రాయలసీమకు నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో పాలకులు ఉన్నారన్నారు.

### చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్....

3 దశల్లో 53.50 టీఎంసీల గోదావరినీటిని ఎత్తిపోసేలా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టినట్టు బాబు చెప్పారు. ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని 4.80లక్షల ఎకరాలకు సాగునీరు, కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 6 మండలాలకు తాగునీరు అందించేందుకు మొత్తం రూ.4,909కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టామన్నారు. నిర్మాణానికి టీడీపీహయాంలో రూ.2,289 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.650కోట్లు పెట్టిందన్నారు. జగన్ రెడ్డి వచ్చాక 699 ఎకరాల భూసేకరణ పనుల్ని ఆపేయడమే గాక, దీనికి సంబంధించిన కోర్టుకేసుల్ని పరిష్కరించలేదని, మొత్తం రూ.143కోట్లు కాంట్రాక్టర్లకు బకాయి పెట్టాడన్నారు. ప్రాజెక్ట్ పూర్తికి ఇప్పుడు కొత్తగా రూ.9,500 కోట్లతో అదనపు అంచనాలు రూపొందించారన్నారు.

### గోదావరి డెల్టా ఆధునికీకరణ

వరదముంపు నివారణకు టీడీపీప్రభుత్వం రూ.236.66 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం కేవలం 6.85కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. అలానే గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులకు టీడీపీహయాంలో రూ.813కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో కేవలం రూ.123కోట్లు మాత్రమే పెట్టిందన్నారు. కొవ్వాడ కాలువ పనులకోసం తమప్రభుత్వంలో 64కోట్లు ఖర్చుపెడితే, ఈప్రభుత్వం కేవలం రూ.1కోటి మాత్రమే పెట్టిందని, దీన్నిబట్టే ఈ ప్రభుత్వప్రాధాన్యత ఏమిటో అర్థమవుతోందని బాబు ఎద్దేవాచేశారు.

### ఎర్రకాలువ ఆధునికీకరణ...

మొత్తం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.143.16కోట్లు అయితే, వరదముంపు ప్రవాహాన్ని 5 వేల క్యూసెక్కుల నుంచి 20,290 క్యూసెక్కులకు పెంచినట్టు బాబు చెప్పారు. ఎర్రకాలువ ఆధునికీకరణతో పశ్చిమ గోదావరిజిల్లాలో 34,364 ఎకరాలకు లబ్ది కలుగుతుందన్నారు. 08-01-2018లో ప్రారంభించిన ఈ పను లకు రూ.104 కోట్లు ఖర్చుపెట్టినట్టు చెప్పారు. వైసీపీవచ్చాక గట్లపూడిక కోసం రూ.30కోట్లు ఖర్చుపెట్టలేక చేతులెత్తేసిందన్నారు.

### పోగొండ రిజర్వాయర్...

ఈ ప్రాజెక్ట్ అంచనావ్యయం రూ.129 కోట్లన్న చంద్రబాబు, 19-02-2018న దీన్ని ప్రారంభించినట్టు చెప్పారు. దీని మొత్తం ఆయకట్టు 4వేల ఎకరాలని, టీడీపీహయాంలో రూ.85కోట్లతో రిజర్వాయర్ నిర్మించినట్టు,ఈ ప్రభుత్వం వచ్చాక కాలువల నిర్మాణ పనులు ఆపేసిందన్నారు.

## చింతలపూడి
## ఎందుకు పూర్తి చేయలేక పోయారు

ఎత్తిపోతల పథకం వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు సెల్ఫీ ఛాలెంజ్



చింతలపూడి: ఉమ్మడి పశ్చిమ, కృష్ణా జిల్లాల పరిధిలో 4.80 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా డిజైన్ చేసిన చింతల పూడి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఎందు కు పూర్తి చేయలేక పోయిందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిల దీశారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చింతల పూడి ఎత్తిపోతల పథకాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చింతల పూడి ఎత్తిపోతల పథకం వద్ద టీడీపీ అధినేత చంద్రబాబు సెల్ఫీ దిగి జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఛాలెంజ్ విసిరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ.4909 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనుల కు శ్రీకారం చుట్టామన్నారు. టీడీపీ హయాంలోనే రూ.2289 కోట్లు ప్రాజెక్టు కోసం ఖర్చు చేశామన్నారు. 53 టీఎంసీల గోదా వరి వరద జలాలను తరలించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ ప్రాజెక్టు ను వైసీపీ ప్రభుత్వం అటకెక్కించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేక పోయారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# యువగళం-జనవాణి

# 177వ రోజు




## 7-08-2023

**జూలకల్లు, గురజాల అసెంబ్లీ నియోజకవర్గం (పల్నాడు జిల్లా).**

**చంద్రబాబు సిఎం అయితేనే లక్షలాదిమంది యువత కలల సాకారం!**

ఈరోజు కారంపూడి శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించి, జూలకల్లు వద్ద గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. కారంపూడిలో జరిగిన బహిరంగసభ, పాదయాత్రకు నియోజకవర్గం నలుమూలల నుంచి వేలసంఖ్యలో ప్రజలు తరలి వచ్చి సంఘీభావం తెలియజేశారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలు నాపై చూపిన అభిమానానికి కృతజ్ఞతలు. మార్గమధ్యలో నడికుడికి చెందిన దండా వెంకట్రామయ్య తమ కష్టాలను చెబుతూ... నాకు గతంలో దాణా చిప్స్ ఫ్యాక్టరీ, క్వారీ ఉండేది. వైసిపి అధికారంలోకి వచ్చాక బెదిరించి ఆ రెండింటినీ మూసివేయించారని చెప్పాడు. వైసిపి వాళ్లు తప్ప మరెవరినీ వ్యాపారాలు చేయనీయడం లేదని, గతంలో ఎన్నడూ ఇలాంటి అరాచక పరిస్థితులు లేవని వాపోయాడు. నర్సరావుపేటకు చెందిన తేజ అనే తమ్ముడు మాట్లాడుతూ... 2020 కరోనా సమయంలో ప్రభుత్వ వైఫల్యంపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాను. దీంతో కక్షగట్టిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి నాపై దొంగమందు అమ్ముతున్నానని తప్పుడు కేసులు బనాయించారు. వైసిపికి వ్యతిరేకంగా పనిచేస్తే తీవ్ర పరిణామాలుంటాయని స్థానిక నేతల ద్వారా ఇప్పటికీ నన్ను బెదిరిస్తున్నారని చెప్పాడు. ముఖ్యమంత్రి జగన్ అండతో పల్నాడు వైసిపి ఎమ్మెల్యేలు తాలిబాన్లను తలదన్నేరీతిలో అరాచకం సృష్టిస్తున్నారు. మాచర్లలో ఎమ్మెల్యే పిన్నెల్లి నరరూప రాక్షసుడిలా మారి టిడిపి కార్యకర్తలను పొట్టన బెట్టు కుంటున్నారు. బిసి నాయకులు చంద్రయ్య, జల్లయ్యలను కిరాతకంగా నడి రోడ్డు మీద నరికి చంపారు. పంగా వెంకటేశ్వర్లు, గన్నె బోయిన గంగరాజుని, కోటయ్యలను దారుణంగా హతమార్చారు. ఈ సందర్భంగా వైసిపి సైకోలకు నేను చెప్పేది ఒక్కటే. మరికొద్ది నెలల్లో రాబోయే టిడిపి ప్రభుత్వంలో మీకు సినిమా చూపించడం ఖాయం.

పాదయాత్ర దారిలో సత్తెనపల్లి నియోజకవర్గం చీమలమర్రికి చెందిన నల్లగట్ల శివకోటేశ్వరరావు తమ మనోగతాన్ని తెలియజేస్తూ... 2018లో ఇంజనీరింగ్ పూర్తయ్యాక గన్నవరం ఎయిర్‌పోర్టు వద్ద ఏర్పాటైన హెచ్ సిఎల్ కంపెనీలో పనిచేసేవాడ్ని. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ కంపెనీ ఇక్కడనుంచి వెళ్లిపోయింది. దాంతో హైదరాబాద్ వెళ్లి వేరే ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నా. మా గ్రామం నుంచి నాలాంటి 150మంది యువకులు హైదరాబాద్, బెంగుళూరు, చెన్నయ్ వంటి పొరుగు రాష్ట్రాలకు వెళ్లి పనిచేస్తున్నారు. మళ్లీ చంద్రబాబు నాయుడు సిఎం అయితే మాలాంటివారికి స్వరాష్ట్రంలో ఉద్యోగాలు చేసుకునే అవకాశం లభిస్తుందని చెప్పాడు. దేశం మొత్తమ్మీద అత్యంత దుర్భిక్షమైన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ ఏర్పాటుద్వారా ఉద్యోగాల పంట పండించిన దార్శనిక నేత చంద్రబాబుగారు. మళ్లీ ఆయన సిఎం అయితేనే శివకోటేశ్వరరావు లాంటి లక్షలాది మంది యువతీయువకుల కలలు నెరవేరతాయి.

కారంపూడిలో కొందరు స్థానికులు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అడ్డగోలు దోపిడీని నాకు తెలియజేశారు. ప్రకాశం,బాపట్ల,పల్నాడు జిల్లాల నుంచి గ్రానైట్ లారీలు తెలంగాణ ప్రాంతానికి వెళ్లాలంటే పిన్నెల్లి బ్రదర్స్‌కి లారీకి రూ.23 వేల చొప్పున పి ట్యాక్స్ చెల్లించాలి. ఈ రూటులో రోజుకు 200 లారీల వెళ్తుండగా, రూ.46 లక్షల రూపాయలు దండుకుంటున్నారు. గ్రానైట్ లారీల ద్వారా గతనాలుగేళ్లలో రూ.700కోట్లు దోచుకున్నారు. నియోజకవర్గంలోని 77 గ్రామాల్లో ఊరికి 5 బెల్టు షాపులు షాపులు ఏర్పాటుచేసి, నంబర్ లేని వాహనాల్లో పి బ్రాండ్ లిక్కర్ సరఫరా చేస్తున్నారు. అక్రమ మద్యం ద్వారా నాలుగేళ్లలో రూ.400 కోట్లు సంపాదించారు. ఆత్మకూరు, రాయవరం, అలుగురాజు పల్లి, అడిగొప్పల అమ్మవారి గుడి పరిసర ప్రాంతాల్లో యథేచ్ఛగా గ్రావెల్ తవ్వేసి రూ.70కోట్లు లాగేశారు. ఇటుక తయారీ పరిశ్రమ యజమానుల్ని ఎమ్మెల్యే బెదిరించి 5 కోట్లు కప్పం కట్టించుకున్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా ద్వారా రూ.73కోట్లు సంపాదించారు. నాగార్జునసాగర్ కాల్వల నిర్వహణ, మరమ్మతు పనులను బినామీ కాంట్రాక్టరుతో చేయించి 30 కోట్లు మింగేశారు. పనులు చేయకుండానే సుమారు 15 కోట్లు పంచాయతీల నిధులు స్వాహా చేశారు. మాచర్లలో ఎవరైనా అపార్ట్మెంట్ కట్టాలంటే పిన్నెల్లి బ్రదర్స్‌కి రూ.20లక్షలు కప్పం కట్టాలట. తాళ్లపల్లి గ్రామ పరిధిలో 50కోట్ల విలువైన 250 ఎకరాలు కబ్జా చేశారు. మాచర్ల పట్టణంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా లేఅవుట్లు వేసి అమ్ముకున్నారు. ఇటువంటి రాక్షసుల అరాచకాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికే నేను యువగళం ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన మొత్తం దూరం: 2354.1 కి.మీ.
నిన్న నడిచిన దూరం: 10.7 కి.మీ.
178వరోజు (8-8-2023) యువగళం వివరాలు
గురజాల అసెంబ్లీ నియోజకవర్గం (ఉమ్మడి గుంటూరుజిల్లా)

ఉదయం
8.00 – జూలకల్లు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
9.00 – జూలకల్లులో స్థానికులతో సమావేశం.
10.00 – పందిటివారిపాలెం క్రాస్ వద్ద స్థానికులతో సమావేశం.
12.00 – జానపాడు శివార్లలో భోజన విరామం.

సాయంత్రం
4.00 – జానపాడు శివార్ల నుంచి పాదయాత్ర కొనసాగింపు.
4.30 – జానపాడులో స్థానికులతో సమావేశం.
6.00 – పిడుగురాళ్ల కన్యకాపరమేశ్వరి గుడి వద్ద బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.
7.15 – పిడుగురాళ్ల ఘంటసాల విగ్రహం వద్ద ముస్లింలతో సమావేశం.
7.35-పిడుగురాళ్ల రాజీవ్‌గాంధీ విగ్రహంవద్ద ఎస్సీ సామాజికవర్గీయులతో భేటీ.
9.05 – పిడుగురాళ్ల వావెళ్ల గార్డెన్స్ విడిది కేంద్రంలో బస.

## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### ప్రచార పిచ్చి పీక్

- చివరకు కోడిగుడ్డుపై కూడ ఫోటో
- రైతు పాస్ బుక్ పై పెద్ద సైజ్ ఫోటో
- ప్రభుత్వ సర్టిఫికేట్లపైన ఫోటోలే ఫోటోలు
- ప్రయివేటు ఇళ్ళ గుమ్మాలపైన ఫోటోలే ఫోటోలు
- కరెంట్ స్థంబాలపైనా ఫోటోలే
- సినిమా హాళ్ళలోనూ ఫోటోలే
- సెల్ ఫోన్ తెరిస్తే ఫోటోలే
- బస్ స్టాండుల్లో ఫోటోలే
- రైల్వే ప్లాట్ ఫారాల్లో ఫోటోలే
- యాడ్ బోర్డులన్నింటా ఫోటోలే ఫోటోలు
- విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తొలగించి తనపేరు పెట్టుకోవడమంటే ప్రచార పిచ్చి పీక్‌కు చేరినట్టే
- హెల్త్ యూనివర్సిటీకి ఎన్.టీ.ఆర్ పేరు తొలగించి తన తండ్రి పేరు పెట్టుకోవడమంటే ప్రచార పిచ్చి పీక్‌కు చేరినట్టే
- ప్రభుత్వ యాడ్స్‌లో మంత్రుల ఫోటోలు తొలగించి తన ఒక్కడి ఫోటో వేసుకోవడమంటే ప్రచార పిచ్చి పీక్‌కు చేరినట్టే
- ఏ ముఖ్యమంత్రి వేసుకోనన్ని ఫోటోలు
- ఏ స్వాతంత్ర సమరయోధునికి లేనన్ని ఫోటోలు
- ఏ దేవుళ్ళ లేనన్ని ఫోటోలు ఉన్నాయంటే
- ప్రచార పిచ్చి పీక్‌కు చేరినట్టే

**కొసమేరుపు ఏమిటంటే**

- కరెంట్ బిల్లులపై తన ఫోటో వేసుకోలేదు
- పెట్రోల్ రసీదులపై తన ఫోటో వేసుకోలేదు
- గ్యాస్ బండ బిల్లుపై తన ఫోటో వేసుకోలేదు
- ఆస్తి పన్ను రసీదుపై తన ఫోటో వేసుకోలేదు
- ఇసుక లోడు రసీదుపైన తన ఫోటో వేసుకోలేదు
- రైతు బజార్ సైన్ బోర్డుపైన తన ఫోటో వేసుకోలేదు
- ప్రచార పిచ్చి పీక్ అయ్యిందంటే
- మ్యాటర్ వీక్‌గా ఉన్నట్టే...



## ప్రియదర్శిని జూరాల

మహబూబ్‌నగర్ జిల్లాలోని
1 లక్షా 4 వేల ఎకరాలకు సాగునీరు
అందించడానికి ఏర్పాటు చేసిన
జూరాల ప్రాజెక్టుకు
మొదటి మట్టి గంప ఎత్తి
పనులు ప్రారంభించిన
రైతుబిడ్డ అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### అక్షరాస్యత పెంపు

అక్షర సంక్రాంతి కార్యక్రమం
ద్వారా 1991లో
44.09% ఉన్న
అక్షరాస్యతను 2003
నాటికి 72.86%నికి
పెంచారు

మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

## బీసీ సంక్షేమానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

186 99% హామీల అమలు అంటే ఇదేనా?




నేడు బీసీల హక్కులకు రక్షణ లేకుండా పోయింది. శాశ్వత కమిషన్ పేపర్లకే పరిమితం.. బీసీలపై గంటకో దాడి, వారానికో హత్య

**బీసీలే బ్యాక్‌బోన్ అంటూ బీసీల వెన్నువిరుస్తున్న జగన్**

చైతన్యరథం

# అన్ని నదుల అనుసంధానంతో
# తెలుగుజాతి ప్రగతే నా లక్ష్యం

## నా సంకల్పాన్ని ఎవరూ అడ్డుకోలేరు: చంద్రబాబు

- తండ్రీ, కొడుకుల నిర్వాకంతో పోలవరానికి తూట్లు
- లైఫ్ లైన్ ప్రాజెక్ట్ కి లైఫే లేకుండా చేసిన మూర్ఖత్వం
- పోలవరం పూర్తవ్వాలి అంటే ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలి



రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మా ణానికి ఐదేళ్ల పాటు రేయింబవళ్లు కష్ట పడిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు తన కష్టానికి, తెలుగు ప్రజ ల భవితకు గండికొట్టిన ముఖ్యమంత్రి జగ న్‌రెడ్డి మూర్ఖత్వంపై తీవ్ర ఆవేదన వెలి బుచ్చారు. సోమవారం నాడు పట్టిసీమ ప్రాజెక్ట్‌ను సందర్శించి విలేకరుల సమా వేశంలో సాగునీటి ప్రాజెక్టులను విధ్వంసం చేసిన జగన్‌రెడ్డి నిర్వాకాలను తీవ్రంగా ఎండగట్టారు. పోలవరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులన్నీ పూర్తికావాలంటే ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలని కోరారు.

పోలవరం సహా, యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు ఎలా నిర్మించాలో ఆచరణలో చేసి చూపించామన్న ఆయన పోలవరం నిర్మాణం కోసం ఎంతగా కష్ట పడ్డామో, ఇప్పుడున్న చేతగాని ప్రభుత్వం వల్ల జాతీయప్రాజెక్ట్‌కు ఎంత నష్టం జరిగిం దో చూస్తున్నామన్నారు.

రాష్ట్రానికి లైఫ్ లైన్ అయిన పోలవరా నికి లైఫే లేకుండా చేశారని పోలవరం పూర్తి కావాలంటే ప్రజల ఆలోచనల్లో మార్పురావాలని బాబు అభిలషించారు. తెలంగాణలో సాగు ఆయకట్టు పెరిగితే, ఏపీలో తగ్గిపోయిందని, తన సంకల్పానికి ఎవరూ అడ్డురాలేరని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానంతో తెలుగుజా తిని ముందుకు తీసుకెళ్లేవరకు ఆగేదిలేదని చంద్రబాబు స్పష్టంచేశారు. గోదావరిలో వృథాగా పోయేనీటిని రాష్ట్రావసరాలకు వినియోగించుకోవడంపై ఎవ రూ అభ్యంతర పెట్టలేరని, పెట్టినా ఉపయోగం ఉండదన్నారు.

ఈ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణం జటిలంగా మారిందన్న ఆయన ధవళేశ్వరం బ్యారేజీ నిర్మించిన కాటన్ ను ఇక్కడి ప్రజలు తమ హృదయాల్లో నిలుపుకున్నారన్నారు. ప్రజలకోసం, కరువుకాటకాలు లేకుండా చేయడంకోసం అతను మానవత్వంతో పనిచేశాడని, దాంతో ఈ ప్రాంతం సస్యశ్యామలమై, అభివృద్ధికి నమూనాగా నిలిచిందన్నారు.

రాష్ట్రంలో ఐదుప్రధాన నదులతోపాటు 69 ఉపనదులున్నాయన్న ఆయన, గోదావరినది అటు శ్రీకాకుళం, ఇటు రాయలసీమ మధ్యలో ఉంటుందని, ఆ నీటిని సమర్థవంతంగా వినియోగిస్తే, రాష్ట్రానికి నీటి సమస్యే ఉండదన్నారు రాష్ట్రానికి వరం పోలవరమన్న అయన, పోలవరం ఎడమ ప్రధాన కాలువ నాగావళికి, వంశధారకు కనెక్ట్ అవుతుందని, కుడిప్రధాన కాలువద్వారా నీటిని తరలించి, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు అందించామన్నారు. కృష్ణాడెల్టాకు అందించాల్సిన 120 టీఎంసీల నీటిని శ్రీశైలంనుంచి రాయలసీమకు తరలించామన్నారు.

పోలవరంసహా రాష్ట్రంలోని అన్నిసాగునీటి ప్రాజెక్టులపై టీడీపీనే ఎక్కువ శ్రద్ధ పెట్టిందన్న ఆయన, స్వర్గీయ ఎన్టీఆర్ చొరవతో తెలుగుగంగ, హంద్రీనీవా పూర్తయ్యాయని, తాను వచ్చాక ముచ్చుమర్రి పూర్తిచేశానన్నారు. ఈ మూడు కే.సీ. కెనాల్ ద్వారా బనకచర్ల వద్ద కలుస్తాయని చెప్పారు పోలవరంతో పాటు చింతలపూడి లిఫ్ట్ పూర్తైఉంటే రాష్ట్రం సుభిక్షమయ్యేదని, ఈ ప్రభుత్వం రావడంతో చెప్పలేనంత నష్టం జరిగిందన్నారు.

### తండ్రీ, కొడుకుల నిర్వాకం

2004లో పోలవరం టెండర్లు పిలిచి మధుకాన్, శీనయ్య సంస్థలకు పనులు అప్పగించారని, అప్పుడే కక్షసాధింపులకు ఈ ప్రాజెక్ట్ బలైందన్నారు. 2004 నుంచి 2014వరకు కేవలం 5 శాతం మాత్రమే పనులు చేశారని, ప్రాజెక్ట్ నిర్మాణంకోసం వై.ఎస్.ప్రభుత్వం చేసిన ఖర్చుకేవలం రూ.423కోట్లు మాత్రమేనన్నారు. రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా, పొరుగురాష్ట్రాలతో ఉన్న వివాదాలు, సమస్యలు పరిష్కరించకుండా, కోర్టుకేసుల్ని పెండింగ్‌లోనే ఉంచి మొక్కుబడిగా పనులు ప్రారంభించారన్నారు. దాంతో 2004 నుంచి 2014వరకు పనులు ఎక్కడి వక్కడే నిలిచిపోయాయన్నారు. ఇవన్నీ పీపీఏ (పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ)నే చెప్పిందన్న బాబు.. ఈ ప్రభుత్వం వచ్చాక చేసిన తప్పుల్ని పీపీఏ ఆధారాలతో సహా ఎత్తిచూపిందన్నారు.. 2004లో హెడ్ వర్క్స్ అవార్డ్ అయ్యి 2009వరకు ఎలాంటి పురోగతి లేకుండా నిలిచిపోయాయని, 2009లో రీ టెండరింగ్ చేసినా, 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేవరకు పనుల్లో ఎలాంటి పురోగతి లేకుండా చేశారని పీపీఏ చాలా స్పష్టంగా చెప్పిందన్నారు.

ఈ ప్రభుత్వం వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం నిర్మాణాన్ని ప్రశ్నార్థకంగా మార్చిన వైనంపై కూడా పీపీఏ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందన్నారు. 2019 ఆగస్ట్ 13న "ప్రస్తుత కాంట్రాక్టర్ పనితీరు సంతృప్తికరంగా ఉన్నందున, కాంట్రాక్ట్ సంస్థను మార్చాల్సిన అవసరంలేదని, 2009లో ఇలానే కాంట్రాక్ట్ సంస్థను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయినట్టు పీపీఏ చెప్పిందన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితి వస్తే ప్రాజెక్ట్ నిర్మాణం కలగానే మిగిలిపోతుందని పీపీఏ మొత్తుకుందని, కొత్త కాంట్రాక్టర్ రావడం వల్ల కనీసం 10నెలలు పనులు ఆలస్యమవుతాయని, పనుల్లో జాప్యం జరుగుతుందని, చేసినపనులకు పాత కాంట్రాక్ట్ సంస్థ బాధ్యత వహించదని, కొత్త సంస్థవస్తే జరిగే పనుల్లో జవాబు దారీతనం లోపిస్తుందని చెప్పిందన్నారు. జగన్ రెడ్డి మూర?ంగా ముందుకెళ్లడం తో చివరకు పీపీఏ చెప్పిందే జరిగిందన్నారు.

నాది దూరదృష్టి-జగన్ ది మూర్ఖత్వం

పోలవరం నిర్మాణంలో కీలకమైన తెలంగాణలోని 7 ముంపు మండలాలను ఏపీలో కలపాల్సిందేనని పట్టుబట్టి, కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంట్ సమావేశాలు జరక్కముందే ప్రత్యేక ఆర్డినెన్స్‌తో 7 మండలాలు ఆంధ్రప్రదేశ్ లో కలిపేలా చేశానని చంద్రబాబు చెప్పారు.

పోలవరం ఎట్టిపరిస్థితుల్లో నిర్మించాలన్న నా కమిట్ మెంట్ కు అదే నిదర్శనమన్న ఆయన.. అనుభవం, ప్రాజెక్ట్ పై అవగాహన ఉండబట్టే అలా చేయగలిగానన్నారు. ఆ వెనువెంటనే డిజైన్స్‌కు క్లియరెన్స్ పొందేలా చేశానని, అదే సమయంలో కోర్టుకేసులు క్లియర్ చేసి, నిర్వాసితులకు పరిహారం అందించి, 5 ఏళ్లల్లో రూ.11,537కోట్లు ఖర్చుపెట్టి, 72 శాతం నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. రూ.55,548కోట్ల ప్రాజెక్ట్ అంచనా వ్యయానికి సాంకేతిక కమిటీ అనుమతులు పొందామన్న ఆయన 5ఏళ్లలో 23 సార్లు పోలవరాన్ని సందర్శించి, పనులపురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులు, కాంట్రాక్ట్ సంస్థతో మాట్లాడి, 82సార్లు వర్చువల్‌గా పనులు పరిశీ లించి, సోమవారాన్ని పోలవారంగా మార్చి అధికారుల్ని, కాంట్రాక్ట్ సంస్థల్ని పనులు వేగంగా జరిగేలా పరుగులు పెట్టించానన్నారు.

50 లక్షల క్యూసెక్కుల వరదనీటిని మళ్లించడానికి అత్యంత కీలకమైన డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం చేపట్టామని, దానికి పైన కింద అప్పర్, లోయర్ కాపర్ డ్యామ్‌లు ఉంటాయని, డయాఫ్రమ్ వాల్‌పై నిర్మించే ఈసీఆర్ఎఫ్ డ్యామ్ కు ఇబ్బంది లేకుండా కాపర్ డ్యామ్‌ల నిర్మాణం ప్రారంభించి, డ్యామ్ డిజైన్ రివ్యూ కమిటీ, పీపీఏల అనుమతితోనే ఈ పనులన్నీ చేశామన్నారు. రెండుకాపర్ డ్యామ్‌లతో పాటు రెండుకిలోమీటర్ల పొడవున డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తిచేశామని, 32,315 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు 24 గంటల్లో పూర్తిచేసి, గిన్నిస్ రికార్డులు సాధించామన్నారు. జరిగిన పనుల్ని పీపీఏ పరిశీలించి అన్నీ బాగున్నాయని సర్టిపై చేసిందన్నారు. ఇంతలో ప్రభుత్వం మారి, పోలవరానికి గ్రహణం పట్టిందన్న చంద్రబాబు తండ్రి నిర్వాకంతో ప్రాజెక్ట్ నిర్మాణం పదేళ్లు వెనక్కువెళితే, కొడుకు తప్పిదాలతో మొత్తం మునిగిపోయిందన్నారు.

### ఇప్పుడు జరిగింది తలుచుకుంటే బాధేస్తోంది..

ప్రభుత్వం మారడంతో మొత్తంగా ప్రాజెక్టే రివర్స్ అయ్యిందన్న ఆయన, ముఖ్యమంత్రి అయిన తొలిరోజునే జగన్ రెడ్డి రివర్స్ టెండర్ అని, కాంట్రాక్ట్ సంస్థల్ని వెళ్లగొట్టాడన్నారు. 18నెలల పాటు ప్రాజెక్ట్ ప్రాంతంలో అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ఎవరూ లేకపోవడంతో, 2020 డిసెంబర్లో వచ్చిన వరదకు అప్పర్ కాపర్ డ్యామ్, లోయర్ కాపర్ డ్యామ్, గైడ్ బండ్ దెబ్బతిన్నాయని, అంతిమంగా డయాఫ్రమ్ వాల్ నిర్మాణమే బీటలు వారిందన్నారు. ఆ సమయంలో ఏంజరిగిం దో కూడా ఈ ప్రబుద్ధులు గుర్తించలేదని, తరువాత ఎప్పుడో ఒకటిన్నర సంవత్స రం తర్వాత మేల్కొన్నారని బాబు ఎద్దేవాచేశారు. ప్రాజెక్ట్ ప్రాంతంలో ఏం జరుగుతోందనే ఇంగితం లేకుండా వ్యవహరించి, డయాఫ్రమ్ వాల్ ఎక్కడుందో తెలియకుండా నోటికొచ్చినట్లు మాట్లాడారన్నారు. అంతా నాశనం అయ్యాక, ఇప్పుడు తీరుబడిగా తమపై నిందలేస్తున్నారని, కొత్తగా డయాఫ్రమ్ కట్టాలంటే రూ.800కోట్లుపైనే అవుతుందని ఈ ప్రభుత్వమే చెబుతోందన్నారు. .

### నిర్వాసితుల్ని మోసగించిన జగన్ రెడ్డి

టీడీపీప్రభుత్వం నిర్వాసితులకు రూ.4,114కోట్లు ఖర్చుపెడితే, ఈప్రభుత్వం రూ.1890కోట్లు ఖర్చుపెట్టిందన్న చంద్రబాబు, మేం నిర్వాసితులకు ఇచ్చిన సాయం సరిపోదని, తాను అధికారంలోకి వస్తే పట్టిసీమ నిర్వాసితులతో సమానంగా పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తానన్న జగన్ రెడ్డి, ఎకరాకు రూ.19లక్షల పరిహారం ఇచ్చి, ఇళ్లు నిర్మిస్తానన్నాడన్నారు. అప్పుడు అలా చెప్పి, ఇప్పుడు కేంద్రమిచ్చే రూ.6.లక్షలకు తోడు తాను రూ.3 లక్షలు మాత్రమే ఇస్తానని నాలుక మడతేశాడన్నారు. అప్పుడు అలా ఎందుకు చెప్పావయ్యా అంటే ఎదురుదాడి చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం సకలవసతులతో పోలవరం నిర్వాసితులకు

- (మిగతా వివరాలు 5లో)

## జగన్‌రెడ్డి విధ్వంసాన్ని ఎత్తిచూపిన నిపుణులు

ప్రాజెక్ట్ దెబ్బతినడానికి వైసీపీప్రభుత్వ అనాలోచిత చర్యలు, మూర?త్వమే కారణ మని హైదరాబాద్ ఐఐటీ నిపుణుల నివేదిక తేల్చిందన్నచంద్రబాబు, 2020లో వచ్చిన 22 లక్షల క్యూసెక్కుల వరదప్రవాహానికి, కాపర్ డ్యామ్ నిర్మాణం సకాలంలో పూర్తిచేయనందున, వరదనీరు ఈసీఆర్ఎఫ్ డ్యామ్ వద్దకు వెళ్లి, డయాఫ్రమ్ వాల్ మొత్తం దెబ్బతిన్నదన్నారు. ఐఐటీ నివేదికలో పేర్కొన్న 14 కారణాల్లో ఒక్కకోవిడ్ మినహా 13 కారణాలు వైసీపీప్రభుత్వ వైఫల్యాలేనని నివేదిక తేల్చిందన్నారు. నివేదికపై అంబోతు రంకెలు, కేకలు తప్ప ఈ మంత్రికి డయాఫ్రమ్ వాల్ గురించి, దాని వెనకున్న ఇతర నిర్మాణాలు, మొత్తంగా ప్రాజెక్ట్ నిర్మాణం గురించే తెలియదన్నారు. 2019లో ఒకసారి వరదొస్తే పట్టించుకోలేదని, 2020లో మరలా వరదొచ్చి .. చివరకు జరగరాని నష్టం జరిగిందన్నారు. దీనిపై ప్రశ్నిస్తే ప్రాజెక్ట్ నిర్మాణం మీరెందుకు చేశారు.. మీరు ఆ డ్యామ్ అక్కడెందుకు కట్టారు.. ఇక్కడెందుకు కట్టారని వితండ వాదన చేస్తున్నారని, . కేంద్రప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని రాష్ట్రప్రభుత్వానికి అప్పగించిందనే ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. తనపై నమ్మకంతో కేంద్రం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని రాష్ట్రప్రభుత్వానికి అప్పగించిందన్న చంద్రబాబు, వీళ్లు అధి కారంలోకి వస్తారని తెలిసుంటే, అసలు ఇచ్చేవాళ్లు కాదేమోనన్నారు.

# నా జీవితం పేదలకు అంకితం





దేవరపల్లి (చైతన్యరథం): నా జీవితం పేదలకు అంకితమని, పేద వాళ్ల జీవితాలు మార్చే వరకు విశ్రమించను అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. దేవరపల్లిలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమం కోసం ఇక్కడికి వచ్చానని, పోలవరం పూర్తి చేసుకుంటే రాష్ట్రంలో సిరులు పండించవచ్చునని అన్నారు. పోలవరం అనేది రాష్ట్రానికి వరం....అలాంటి ప్రాజెక్టుకు ఒక దద్దమ్మ, సైకో నాశనం చేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. సాగునీటి రంగానికి జగన్ తీరని ద్రోహం చేశాడని, టీడీపీ హయాంలో రూ.68 వేల కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఖర్చు పెడితే...జగన్ కేవలం 22 వేల కోట్లు ఖర్చుపెట్టారని, ఇలా అయితే ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి అవుతాయి.? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో జగన్ పాలనలో ఒక్కరు కూడా ఆనందంగా లేరని, అన్ని ధరలు పెరిగిపోవడంతో... నిత్యావసర వస్తువులతో పాటు 8 సార్లు కరెంట్ చార్జీలు పెంచారని అన్నారు. నాడు 5 ఏళ్లు ఒక్క రూపాయి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదని, మళ్లీ హామీ ఇస్తున్నా అధికారంలోకి వచ్చిన తరవాత కరెంట్ చార్జీలు పెంచను అని హామీ ఇస్తున్నా కుదిరితే కరెంట్ చార్జీలు తగ్గిస్తా అని హామీ ఇస్తున్నా. ఆర్టీసీ టిక్కెట్లు రేట్లు పెరిగాయి....ఇంటి పన్నులు పెరిగాయి. జగన్ బటన్ నొక్కాను అంటున్నాడు... మరి తన నొక్కుడు గురించి చెప్పాలి. రాష్ట్రంలో మందు బాబుల బలహీనతను ఆయుధంగా మార్చుకుని జగన్ మద్యం ధరలు పెంచాడు.

నాణ్యత లేని మద్యం అమ్ముతున్నాడు. మద్యం షాపుల్లో ఆన్లైన్ చెల్లింపులు లేవు. మద్యం షాపుల్లో డబ్బు తాడేపల్లి కొంపకు పోతుంది. ఈ ప్రాంతంలో ఇసుక అంత ఎటుపోతుంది? ఎందుకు జగన్ వచ్చిన తరువాత ఒక్కరికి అయినా ఉద్యోగం వచ్చిందా...ఒక్క డీఎస్సీ వచ్చిందా....అందుకే అంతా బాబు రావాలి అంటే బాబు రావాలి అంటున్నారు. అందుకే యువగళం అనే పథకాన్ని ప్రకటించాను. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు నెలకు రూ.3 వేలు భృతి ఇస్తామన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ధాన్యం రైతులకు కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేకపోయిన ప్రభుత్వం ఇది. రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు.

రాష్ట్రంలో ప్రజల కష్టాలు అలోచించి సూపర్ సిక్స్ అనే కార్యక్రమం ప్రకటించామని చంద్రబాబు తెలిపారు. మహిళల కోసం మహా శక్తి అనే పథకం అమలు చేస్తామన్న ఆయన... నా జీవితం పేదలకు అంకింతమని, పేద వాళ్ల జీవితాలు మార్చే వరకు విశ్రమించనని తెలిపారు. పేదలను పైకి తీసుకువచ్చే పి4 అనే విధానాన్ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి అందరూ కలిసి రావాలని, గోపాలపురంలో యువకుడైన వెంకటరాజుకు అందరూ సహకరించాలని కోరారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినదించారు.

# అన్ని నదుల అనుసంధానంతో తెలుగుజాతి ప్రగతే నా లక్ష్యం

(4వ పేజీ తరువాయి)

గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇళు కట్టించి ఇస్తే, ఈ నాలుగేళ్లలో ఈ ముఖ్యమంత్రి ఒక్కఇల్లుకట్టలేదన్నారు. వారికి ఇవ్వాల్సిన పరిహారాన్ని తన పార్టీవాళ్లకు దోచిపెట్టాడని నిర్వాసితుల్ని కొండలు, గుట్టలకు వదిలేసి చివరకు వరదసాయం పేరుతో బంగాళాదుంపలు, టమాటాలు పంచిపెట్టాడని ఎద్దేవాచేశారు. .

**ఎప్పుడేం చేయాలో తెలియని ముఖ్యమంత్రి**

45.72 మీటర్ల ఎత్తుతో మేంనిర్మాణాన్ని ప్రారంభిస్తే, ఈయనొచ్చాక 41.15 మీటర్లకు కుదించాడని, ముఖ్యమంత్రే ఎత్తుతగ్గిస్తే, డబ్బులివ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం సరేననక వద్దు అంటుందా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఎత్తు తగ్గిస్తే, కేంద్రానికి జగన్ రెడ్డికి వచ్చే నష్టమేమీ లేదని, అంతిమంగా నష్టపోయేది రాష్ట్రమేనన్నారు. నాలుగేళ్లలో పోలవరానికి రూ.4,611 కోట్లు ఖర్చుపెట్టినట్టు ముఖ్యమంత్రి చెబుతున్నాడని, ఆ డబ్బు కూడా టీడీపీ హయాంలో చేసిన పనులకు సంబంధించి కేంద్రమిచ్చిందేనన్నారు. ఆ నిధుల్నికూడా సక్రమంగా పనులకోసం ఖర్చుచేయలేదని, చచ్చీచెడి 4శాతంపనులు చేసే సరికి ఈ ముఖ్యమంత్రి పని అయిపోయిందన్నారు. ప్రాజెక్ట్ సందర్శనకు ఎవరినీ అనుమతించకుండా ఆ ప్రాంతాన్ని జగన్ రెడ్డి నిషేధిత ప్రాంతంగా మార్చాడన్న బాబు టీడీపీ హయాంలో బస్సులుపెట్టి జనాల్ని తీసుకెళ్లి ప్రాజెక్ట్ పనులు చూపించామన్నారు. వరదలు వచ్చి నిర్వాసితులు కొండలు, గుట్టలెక్కితే వారి ముఖం చూడటానికి ముఖ్యమంత్రికి తీరికలేదని, ఎప్పుడు ఏంచేయాలో తెలియని ఇతనితో మొత్తానికి ప్రాజెక్ట్ నిర్మాణమే గోదావరి పాలైందని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఇలాచేసిన ఈ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కావాలనే పోలవరం పనులకు అడ్డుతగిలాడని, ప్రాజెక్టుకి సంబంధించి కోర్టులోఉన్న కేసుల్లో మోకాలడ్డాడన్నారు. 2010-11 ధరల ప్రకారం ప్రాజెక్ట్ అంచనాలు అమోదించాలని, ఎక్కువ ఇవ్వవద్దని ఆ రోజుల్లో ఢిల్లీలో లాబీయింగ్ జరిపాడన్నారు. అబద్ధాలు, అసత్యాలతో పోలవరంపై పుస్తకాలు ముద్రించాడని, జగన్ రెడ్డి చేసిందంతా దుష్ప్రచారమని పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రులే చెప్పారన్నారు. ఇప్పటి కైనా వితండవాదం..రంకెలేయడం మాని, చేసినతప్పుల్ని బేషరుతుగా ఒప్పుకొని ముఖ్యమంత్రి, మంత్రులు చెంపలేసు కోవాలన్న బాబు, వీళ్లంతా కలిసి క్షమించరాని నేరంచేసి జాతిద్రోహానికి పాల్పడ్డారని, జగన్ రెడ్డి చేతగానితనం వల్ల రాష్ట్రం మునిగిపోయిందన్నదే నా బాధ, ఆవేదన అన్నారు.



**వాయిదాల పర్వంతో వినాశనం**

పోలవరం ఎప్పుడు పూర్తవుతుంది అంటే 2021 ఏప్రిల్.. జూన్ అని ఒక సారి... తరువాత 2021 డిసెంబర్.. 2022 ఖరీఫ్ (ఏప్రియల్)... 2022 డిసెంబర్.. 2023 ఖరీఫ్ అంటూ నోటి కొచ్చిన తేదీలు ఈ ముఖ్యమంత్రి చెప్పా డన్నారు. మరోసందర్భంలో ప్రాజెక్ట్ మంచి స్పీడు లో జరుగుతోందని, బాగా పనులు జరుగుతున్నాయని చెప్పాడని, క్రెడిబులిటీ అనేది చేసేపనులతో వస్తుం దని గొప్పలు చెప్పాడని, ఇదేనా జగన్ రెడ్డి క్రెడిబులిటీ అని చంద్రబాబు నిలదీశారు.

ముఖ్యమంత్రి బాటలోనే గతంలో ఇరిగేషన్ మంత్రిగా ఉన్న ఆయన పర్సంటా.. అరపర్సంటా అంటూ రెచ్చిపోయాడని, ఇప్పుడున్న అయన ఆంబోతులా రంకెలేస్తున్నాడన్నారు. ఇంకా సిగ్గులేకుండా ఒకసందర్భంలో మేం ఎప్పుడూ తేదీ, సంవత్సరం చెప్పలేదని ఈ మంత్రి బుకాయించాడన్నారు. 2021 డిసెంబర్ కి ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని విజయ సాయి రెడ్డి చెప్పాడని, వీళ్ల మాటలు విన్నాక వీళ్లకంటే జోకర్లే నయమనిపిస్తోందని బాబు దెప్పిపొడిచారు.



పుంగనూరు ఘటన సంబంధించి పోలీసులు పలు అక్రమ కేసులు నమోదు చేసిన నేపథ్యంలో పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామకృష్ణారెడ్డి సోదరి కూతురు సోమవారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పార్టీ అధినేత చంద్రబాబుని కలిశారు. మీ కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అక్రమ కేసులను ధైర్యం గా ఎదుర్కొంటామని చంద్రబాబువారికి హామీ ఇచ్చారు.

# పెద్దిరెడ్డి కుటుంబానిదే క్రిమినల్ చరిత్ర

రాయలసీమలో సాగునీటి పెండింగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ ప్రాజెక్టులకు రూ.8వేల కోట్లు కేటాయించారు. అనుమతులు లేని, రైతు వ్యతిరేక, పర్యావరణ వ్యతిరేక పెద్దిరెడ్డి ప్రాజెక్టులకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రూ. 100 కోట్లు జరిమాన విధించింది. జరిమానాగా రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.25 కోట్లు న్యాయ స్థానాలలో జమ చేయడమైంది. రూ.8 వేల కోట్ల దోపిడీ వెల్లడికాకుండా ప్రజా దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు కాన్వాయపై దాడి చేయించే నేరపూరిత కుట్రలకు మంత్రి పెద్దిరెడ్డి ఒడిగట్టారు. అందులో భాగంగానే 4.8.2023నతన తమ్ముడి నియోజకవర్గమైన మొలకలచెరువులో చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేయించేందుకు రౌడీలను పురమాయించారు. ఈ రౌడీ మూకల్ని కాన్వాయ్ దగ్గరకు రాకుండా సర్కిల్ ఇన్ స్పెక్టర్ సాదిక్ అలీ నివారించారు. అందువల్ల అక్కడ చంద్రబాబు గారి కాన్వాయ్ సాఫీగా వెళ్లింది. ఎలాంటి ఘర్షణలు జరగలేదు. లా అండ్ అర్డర్ విధులు సక్రమంగా నిర్వహించిన సీఐ సాదిక్ అలీని అభినందించాల్సింది పోయి అందుకు విరుద్ధంగా సీఐని ఎందుకు మరుసటి రోజే బదిలీ చేశారు? దీన్ని బట్టి విధ్వంసం సృష్టించాలనే కుట్ర పెద్దిరెడ్డి సోదరులకు వుందని స్పష్టమౌతోంది.

తంబళ్లపల్లి నియోజకవర్గం మొలకల చెరువులో వైసీపీ దాడుల కుట్ర విఫలమైన తరువాత అంగళ్లు గ్రామంలో చంద్రబాబు కాన్వాయ్‌పై పెద్దిరెడ్డి రౌడీ మూకలు దాడి చేశారు. టీడీపీ కార్యకర్తల తలలు పగల గొట్టి రక్తం పారించారు. టీడీపీవారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ విధ్వంసానికి బాధ్యత పెద్దిరెడ్డి కాదా? సీం పర్యటనలకు ముందు రోజు నుండే ప్రతిపక్ష నేతల్ని, ఉద్యోగ నేతల్ని పోలీసులు అరెస్టులు చేస్తున్నారు. ఎలాంటి నిరసనలకు అవకాశం ఇవ్వడంలేదు. మరి ప్రతిపక్ష నేత కాన్వాయ్



పోలీసు అనుమతితో వస్తుంటే దాన్ని అడ్డగించి దాడి చేసేందుకు వచ్చే వైసీపీ రౌడీలను పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదు? అంగళ్లు గ్రామం వద్ద రౌడీ గుంపును ఎలా అనుమతించారు? ఇది పోలీసులు పెద్దిరెడ్డి క్రిమినల్ రాజకీయాలలో పాలు పంచుకోవడం కాదా? చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి చేసి తలలు పగులగొట్టి, వాహనాలు ధ్వంసం చేసి, ప్రతిపక్ష నేతపైన, ఎన్. ఎస్. జీ కమెండోల పైన రాళ్ల దాడి చేసిన వారిపై తూతూ మంత్రంగా సాధారణ కేసులు పెట్టడం పోలీసులు పెద్దిరెడ్డి క్రిమినల్ చర్యల్లో భాగస్తులు కావడం కాదా? వైసీపీ రౌడీలపై తగు కేసులు పెట్టకుండా, అంగళ్లులో బాధితులైన టీడీపీ నేతలపై సెక్షన్ 307 కింద హత్యాప్రయత్నం కేసు పెట్టడం పెద్దిరెడ్డి క్రిమినల్ చర్యల్లో పోలీసు అధికారులు పాలుపంచుకోవడం కాదా?

సాయంత్రం 4 గంటల ప్రాంతంలో చంద్రబాబుకు స్వాగతం పలకడానికి వచ్చిన తెలుగుదేశం కార్యకర్తను విచక్షణా రాహితంగా కొట్టారు. తల పగిలి స్పృహ కోల్పోయిన టీడీపీ కార్యకర్తను అస్పత్రికి తీసుకెళ్లడం జరిగింది. ఈ ఘటన తరువాతనే అక్కడ అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లకు కారణం పోలీసులు టీడీపీ కార్యకర్తల తల పగలగొట్టడం, టియర్ గ్యాస్ విడుదల చేయడమేగాని స్వాగతం పలకడానికి వచ్చిన ప్రజలు కాదు. పెద్దిరెడ్డి ప్రోద్బలంతో పోలీసులు సృష్టించిన అల్లర్లను సాకుగా తీసుకుని అరు హత్యా ప్రయత్నం, అక్రమ కేసులు పెట్టారు. వందకు పైగా టీడీపీ నేతల్ని అక్రమ కేసుల్లో ఇరికించారు. గ్రామాలపై పడి అరాచకం చేస్తున్నారు. అల్లర్లు జరిగిన ప్రాంతంలో లేని కార్యకర్తలు, నేతలు, వృద్ధులపై హత్యా ప్రయత్నం కేసులు పెట్టడం అధికార దుర్వినియోగంకాదా?

పాలసముద్రం పోలీసు అధికారి బి. ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుంగనూరు ఇన్‌ఛార్జ్ చల్లబాబుతో పాటు 37 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఇందులో నిందితుల జాబితాలో ఏ 30గా పలమనేరు నియోజకవర్గంలోని వి.కోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షుడు రంగనాథ్ పేరు పెట్టారు. రంగనాథ్ స్వగ్రామం అనంతపురంలో 4.8.2023 సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వైసీపీ, టీడీపీ పక్షాల మధ్య ఘర్షణ జరగడంతో ఎస్.ఐ మనోహర్ అక్కడ లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు వి.కోట పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. పుంగనూరులో అదే రోజు సాయంత్రం 4.45 గంటలకు పోలీసులపై దాడి చేసిన కేసులో రంగనాథ్‌ను ఏ 30వ నిందితుడిగా అక్రమంగా కేసు నమోదు చేశారు. దాదాపు ఒకే సమయంలో రంగనాథ్ వి కోటలోను, అక్కడ నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుంగనూరులో ఎలా వుండగలరో ఎస్.పీ గారు సమాధా నం చెప్పాలి. దీన్ని బట్టి చూస్తే పెద్దిరెడ్డి ఇచ్చిన పేర్లను పోలీసులు కేసులో ఇరికించారు.

పుంగనూరు వైసీపీ నేతలు చంద్రబాబు పర్యటనకు ముందు రోజు నుండే చంద్రబాబును పుంగనూరు నియోజకవర్గంలో తిరగనీయమని సవాళ్లు చేస్తున్న వీడియోలు బహిరంగమయ్యాయి. రాష్ట్రమంతా సోషల్ మీడియాలో చూశారు. మరి ఈ సవాళ్లు చేసిన పుంగనూరు వైసీపీ నేతల్ని ఎందుకు ముందస్తు అరెస్టులు చేయలేదు? పోలీసు అధికారులు పెద్దిరెడ్డి క్రిమినల్ చర్యల్లో భాగస్తులయ్యారని స్పష్టమౌతోంది.

చల్లా రామచంద్రారెడ్డి పీఏను హింసించి తప్పుడు స్టేట్ మెంట్ రాయించుకొని పెద్దిరెడ్డికి అనుకూలంగా అధికారుల చేత తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారు. పెద్దిరెడ్డి క్రిమినల్ వ్యూహ రచన చేసి దాన్ని చల్లా రామచంద్రారెడ్డికి అంటగట్టే కుట్ర చేస్తున్నారు.

పెద్దిరెడ్డి కుటుంబానికి క్రిమినల్ రికార్డు వుంది గాని టీడీపీ నేతలకు లేదు. క్రిమినల్ రాజకీయాలు, దోపిడీ రాజకీయాలు చేస్తున్నది పెద్దిరెడ్డి కుటుంబమే.

### పెద్దిరెడ్డి అరాచకాలు

1. మద్యం రేట్లను ప్రశ్నించిన దళిత యువకుడు ఓంప్రతాప్ పంగనూరులో శవమై తేలాడు
2. రామచంద్రయాదవ్ ఇంటిని ధ్వంసం చేయించాడు
3. జడ్జి రామకృష్ణపై అక్రమకేసులు పెట్టించి అతన్ని జైలుపాలు చేశారు. అతని తమ్ముడు ఇంటిపై దాడి చేయిం చాడు.
4. మొలకలచెరువు జడ్.పి.టిసి భర్త కొం డ్రెడ్డిపై అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించారు.
5. పెద్దఉప్పరపల్లెలో టీడీపీ సానుభూతి పరులైన రైతులకు చెందిన మామిడి చెట్లను 1500 ఎకరాల్లో పెరికించి వేశారు.
6. బల్క్ మిల్క్ సెంటర్లను మూయించి వేసి తన సొంత డెయిరీ శివశక్తి డైరీ ద్వారా రైతుల్ని దోపిడీ చేస్తున్నారు.
7. వలిగట్ల వాగు నుంచి రోజుకు 150 ట్రక్కులు ఇసుక బెంగుళూరుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.
8. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సంబంధించిన సిగ్మా కంపెనీకి మద్యం ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టు కొట్టేసి దోపిడీ చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఒక మద్యం డిస్టలరీ స్వాధీనం చేసుకుని దోపిడీ చేస్తున్నారు. ఇలా రూ.40వేల కోట్లు దోపిడీ చేశారు.
9. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఇటీవల ఎర్రచందనం స్మగ్లర్ మరియు అలిపిరి క్లైమోర్ బాంబు బ్లాస్టు కేసులో నింది తుడైన కొల్లం గంగిరెడ్డి ఇంటికి ఎందు కు వెళ్లి కలిశాడు?

## మంత్రి అప్పలరాజుపై చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి అచ్చెన్నాయుడు ఫిర్యాదు



అమరావతి: అర్హత ఉన్నప్పటికీ ప్రతిపక్ష పార్టీల సానుభూతిపరుల ఓట్లను తొలగించాలంటూ మంత్రి సీదిరి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలను పరిశీలించి, ఆయనపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. మంత్రి అప్పలరాజు చేసిన వ్యాఖ్యలను శనివారం ఒక లేఖ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి అచ్చెన్నాయుడు తీసుకువెళ్లారు. ఫామ్ - 7 ద్వారా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తున్నారని అ లేఖ లో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 20.50 లక్షల ఓట్లను తొలగించారన్నారు. ఏ కారణంతో ఓట్లు తొలగించారో వివరిస్తూ జాబితా ఇవ్వాలి. మంత్రి అప్పల రాజుపై ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సత్వరమే చర్యలు తీసుకోవాలని అచ్చెనాయుడు డిమాండ్ చేశారు.

## వరద సాయంపై జగన్‌రెడ్డి మౌనం

### పోలవరంలో ఒక్కసారిగా నీరు నింపితే డ్యామ్ కూలిపోతుందన్న కొత్తవాదన

ఇటీవల వరదల ముంపునకు గురైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిన్న పర్యటించిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధితులకు తన ప్రభుత్వం అందించిన సాయంపై మౌనం వహించారు. కూనవరం, వీ.అర్.పురం మండలాలకు చెందిన కొందరు బాధితులతో మొక్కుబడిగా ముఖాముఖీగా సమావేశమయ్యారు. అనంతరం అధికార యంత్రాంగం తగురీతిలో బాధితులను ఆదుకున్నదా.. లేదా అన్నవిషయంపై మాత్రం ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడలేదు. అయన చేసిందల్లా.. మీలో ఎవరికైనా సాయం అందకపోతే నాకు చెప్పండి అని అడగడమే. జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఏ బాధితుడు అయినా వారిపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసే ధైర్యం చేయగలడా? ఈ సంగతి ముఖ్యమంత్రికి తెలియదా? తెలిసిమరీ ఈ నాటకాలు ఎందుకు?

కొద్ది వారాలుగా వరదల వలన కొన్ని జిల్లాల్లో భారీఎత్తున ప్రజలు నిరాశ్రయులైనా... మీ తిప్పలు మీరు పడండి... నేను తీరిగ్గా వస్తాను అన్న ధోరణిని వ్యక్తంచేసిన ముఖ్య మంత్రి ఆ మేరకు నిన్న అల్లూరి జిల్లాలో పర్యటించి బాధితులకు సాయం అందిన తీరుపై మాత్రం ఎటువంటి వ్యాఖ్య చేయలేకపోవడం.. బాధితులకు సాయం అందిన తీరుకి అద్దం పడుతోంది. వరదలతో బాధపడేవారికి నిత్యావసర సరుకులు, ఇళ్లకు నష్టం జరిగితే ఆర్థిక సహాయం చేయమని అధికారుల్ని అదేశించానని చెప్పిన జగన్‌రెడ్డి.. అవి ఏ మేరకు అందాయో తెలుసుకొని వెల్లడించాల్సిన బాధ్యతను విస్మరించారు. అటువంటప్పుడు.. ఈ మొక్కుబడి పర్యటనలు ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.

#### పోలవరంపై అయోమయం

2021 జూలై నెలలో వరదలు వచ్చినప్పుడు పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన జగన్‌రెడ్డి పునరావాస కార్యక్రమాన్ని 2022 సెప్టెంబర్ నాటికి పూర్తిచేస్తామని హామీ ఇచ్చి.. ఎక్కడవేసిన గొంగడి అక్కడే ఉండగా నిన్నటి పర్యటనలో వేరే పల్లవి ఎత్తుకున్నాడు. నిర్వాసితులకు డైరెక్ట్‌గా సాయం అందించమని



ప్రధానమంత్రి మోదీని కోరానని అది త్వరలో సాకారం కావచ్చంటూ చాలా అస్పష్టంగా మాట్లాడి మొహం చాటేశాడు.

పోలవరం ప్రాజెక్టులో ఒక్కసారిగా నీరు నింపితే డ్యామ్ కూలిపోతుందని.. అందుకని మూడు దశల్లో నింపాల్సి ఉంటుందని కొత్త వింతవాదనకు తెరతీసి ఈ జీవనాడి ఇప్పట్లో వెలుగుచూసే అవకాశం ఏమాత్రం లేదని తేటతెల్లం చేశాడు. భూములిచ్చిన వారికి సాయంపై తానిచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చని ముఖ్యమంత్రి, రానున్న ఎన్నికల్లోపు ఇస్తానని మరోగడువు పెట్టాడు.

# కారంపూడిలో దద్దరిల్లిన యువగళం పాదయాత్ర

**బహిరంగసభకు పోటెత్తిన జనం... మహిళల నీరాజనం / గురజాల నియోజకవర్గంలో యువనేతకు ఘనస్వాగతం**









మాచర్ల: అరాచకపాలనను అంత మొందించేందుకు యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మాచర్ల నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. యువనేత లోకేష్ రాకతో కారంపూడి పట్టణ వీధులు కిటకిటలాడాయి. దారిపొడవునా మహిళలు యువనేతకు హారతులతో నీరాజనాలు పట్టారు. కారంపూడి వీర్లగుడి సెంటర్ లో నిర్వహించిన బహిరంగసభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్దఎత్తున తరలిరావడంతో పరిసరాలు కిటకిటలాడాయి. కారంపూడి పట్టణంలో వివిధ వర్గాల ప్రజలు యువనేత లోకేష్ ను కలుసుకొని నాలుగేళ్ల రాక్షసపాలనలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను ఏకరువుపెట్టారు. మరో 9నెలలు ఓపిక పట్టాలని, రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇస్తూ యువనేత ముందుకుసాగారు. కారంపూడి శివారు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన 177వరోజు పాదయాత్ర కారంపూడి తాండా, ఎన్ఎస్ పి కెనాల్, చెక్ పోస్టు, చెన్నకేశవస్వామి గుడి, వీర్లగుడి సెంటర్, సన్నిగుండ్ల మీదుగా గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించి, జూలకల్లు శివారు విడిది కేంద్రానికి చేరుకుంది. జూలకల్లు శివార్లలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో యువనేత లోకేష్ కు ఘనస్వాగతం లభించింది. బాణాసంచా మోతలు, డప్పుశబ్దాలు, విచిత్ర వేషధారణల నడుమ కార్యకర్తల కేరింతలు కొడుతూ యువనేతను స్వాగతించారు. 177వరోజు యువనేత లోకేష్ 10.7 కి.మీ.ల మేర పాదయాత్ర సాగించారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2354.1 కి.మీ.ల మేర పూర్తయింది. గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లలో మంగళవారం నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు.







# జగన్ పనిఅయిపోయింది... అందుకే బంద్‌కి పిలుపు!

(7వ పేజీ తరువాయి)

5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000ఇస్తాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

### మాచర్లను అభివృద్ధి చేసింది టీడీపీ!

తెలుగుదేశం పార్టీని గెలిపించక పోయినా 2014నుండి 2019 వరకూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసాం. 2వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టీడీపీ. గ్రామాల్లో సిసి రోడ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, డబల్ రోడ్లు, టిడ్కో ఇళ్లు,పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, అఖరికి స్మశానాలు కూడా అభివృద్ధి చేసింది టీడీపీ.కానీ మీరు పాలిచ్చే ఆవుని వద్దనుకుని తన్నే దున్న పోతుని తెచ్చుకున్నారు. మాచర్లని అభివృద్ధి చేస్తాడని మీరు నాలుగుసార్లు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గెలిపించారు. నాలుగేళ్లుగా మాచర్లలో అభివృద్ధి నిల్లు..అరాచకం ఫుల్లు. మాచర్లలో జరుగుతున్న అవినీతి, అరాచకాల గురించి తెలుసుకున్న తరువాత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేరును పిల్లి రామకృష్ణారెడ్డిగా మార్చా.

### మాచర్లను దోచేస్తున్న పిన్నెల్లి సోదరులు

పిల్లి రామకృష్ణారెడ్డి,ఆయన తమ్ముడు పిల్లి వెంకట్రామిరెడ్డి కలిసి నియోజక వర్గాన్ని దోచుకుంటున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి వచ్చే గ్రానైట్ లారీలు తెలంగాణ ప్రాంతానికి వెళ్ళాలి అంటే పిల్లి బ్రదర్స్‌కి లారీకి రూ.23 వేల చొప్పున పన్నుకట్టాలి.రోజుకు 200 లారీల నుంచి రూ.46లక్షల రూపాయలు దండు కుంటున్నారు. ఈలారీల ద్వారా నాలుగేళ్లలో దోచింది రూ.700కోట్లు. రాష్ట్రమంతా జగన్ జేబ్రాండ్లుఅమ్ముతుంటే మాచర్లలో మాత్రం పి బ్రాండ్ లిక్కర్ అమ్ముతున్నారు పిల్లి బ్రదర్స్. 77గ్రామాలు, ఊరికి 5బెల్టు షాపులు, నంబర్‌లేని వాహనాల్లో పి బ్రాండ్ లిక్కర్ సరఫరా.ఒక్కో క్వార్టర్‌పై రూ.60పి.ట్యాక్స్. లిక్కర్‌లో రోజుకి రూ.25లక్షల ఆదాయం. మహిళల తాళిబొట్లు తెంచి పిల్లి బ్రదర్స్ లిక్కర్‌లో సంపాదించింది రూ.400 కోట్లు. గుట్కామట్కా గంజాయి, పేకాట క్లబ్బులు అన్నీ పిల్లి బ్రదర్స్ గ్యాంగులే నడిపిస్తున్నాయి. అల్మకూరు, రాయవరం, అలుగురాజుపల్లి, అడిగొప్పుల అమ్మవారి గుడి పరిసర ప్రాంతాల్లో గ్రావెల్ అక్రమంగా తవ్వేస్తున్నారు. ఒక్క గ్రావెల్ దోపిడీ లోనే పిల్లి బ్రదర్స్ ఆదాయం రూ.70 కోట్లు.

### రేషన్ బియ్యంపై రూ.73కోట్లు స్వాహా!

ఇటుక తయారీ పరిశ్రమ యజమానుల్ని బెదిరించి 5కోట్లు కప్పం కట్టించుకున్నాడు. రేషన్ బియ్యం అక్రమ రవాణా ద్వారా రూ.73 కోట్లు సంపాదించారు. నాగార్జున సాగర్ సాగునీటి కాల్వల నిర్వహణ మరియు మరమత్తులను బినామీ కాంట్రాక్టరుతో చేయించి 30 కోట్లు మింగేశారు. పనులు చేయకుండానే సుమారు 15 కోట్లు పంచాయతీల నిధులు స్వాహా చేశారు. కౌలు రైతుల పేర్లతో రైతుభరోసా, ఇన్పుట్ సబ్సిడీలు కొట్టేసారు పిల్లి బ్రదర్స్. మాచర్లలో ఎవరైనా అపార్ట్మెంట్ కట్టాలి అంటే పిల్లి బ్రదర్స్‌కి రూ.20 లక్షలు కప్పం కట్టాలి. రైతులు పొలం పాస్బుక్ కోసం అప్లై చేస్తే ఎకరాకు 15 వేలు వసూలు చేస్తున్నారు. తాళ్లపల్లి గ్రామం పరిధిలో 50 కోట్ల విలువైన 250 ఎకరాలు కబ్జా చేసారు. మాచర్ల పట్టణంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా లేఅవుట్లు వేసి అమ్ముకున్నారు.

### పసుపు సైన్యాన్ని చూస్తే వారికి భయం!

పిల్లి బ్రదర్స్ పిరికివాళ్లు, పసుపు జెండా చూస్తే పోసుకుంటారు. పసుపు సైన్యాన్ని చూస్తేభయం.పిల్లి బ్రదర్స్ పోలీసుల్ని, రౌడీలను అడ్డం పెట్టుకొని బ్రతుకుతున్నారు. బిసి నాయకులు చంద్రయ్య, జల్లయ్యలను కిరాతకంగా నడిరోడ్డు మీద నరికి చంపేసారు. టిడిపి క్యాడర్ నాట్‌ఫర్ సేల్. చంద్రయ్య గొంతుపై కత్తిపెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై చంద్రబాబు, జైటీడీపి అన్నారు.అదీ టీడీపి దమ్ము. పంగా వెంక టేశ్వర్లు, గన్నెబోయిన గంగరాజుని,కోటయ్యను హత్య చేశారు. పిల్లి బ్రదర్స్ చాలా పెద్ద తప్పు చేసారు. నా కార్యకర్త వైపు చూస్తేనే నేను ఊరుకోను అలాంటిది నాయకుల్ని, కార్యకర్తల్ని చంపారు. నేను ఊరుకుంటానా? పిల్లి బ్రదర్స్ భయాన్ని పరిచయం చేసే బాధ్యత నాది.బ్రహ్మారెడ్డిని చూస్తే పిల్లి బ్రదర్స్ వణికిపోతారు.2024లో మనపులి ఎమ్మెల్యే అవ్వడం ఖాయం. మాచర్లలో ప్రజలు ప్రశాంతంగా ఉండాలి అంటే బ్రహ్మారెడ్డి గెలవాలి.పిల్లి బ్రదర్స్ అండ్‌గ్యాంగ్ మాచర్లలో ఉన్నా మద్రాసులో పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.

### వరికపూడిశెల పూర్తిచేస్తాం!

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయిద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. వరికెపూడిశెల ప్రాజెక్టు పూర్తిచేస్తాం. మాచర్ల పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తాం. మాచర్లలో ఉన్న 50పడకల ఆసుపత్రి పరిధిని పెంచి అన్ని వైద్య సదుపాయాలతో 100 పడకల సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్‌గా మార్పుచేస్తాం. దుర్గి మిర్చియార్డులో అన్నివసతులు కల్పించి పూర్తిస్థాయిలో అమ్మకాలు,కొనుగోళ్ల లావా దేవీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం. అవసరమైన మేర కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం.







### మౌలిక సదుపాయాలకు
## రూ.25 లక్షలు అవసరం:

**కారంపూడి ముస్లింలు**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి చెక్ పోస్టు వద్ద ముస్లిం సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సుమారు 4వేల ముస్లిం జనాభా ఉంది. గత ప్రభు త్వంలో షాదీఖానా నిర్మించారు. ఇతర మౌలిక సదుపాయాలకు రూ.25 లక్షల అవసరం. గత ప్రభుత్వంలో శ్మశానానికి చుట్టూ నిర్మించ తల పెట్టిన ప్రహరీ అసంపూర్తిగా ఉండిపోయింది. దాన్ని పూర్తి చేసేందుకు రూ.15 లక్షలు అవసరం ఉంది.వైసిపి ప్రభుత్వం వచ్చాక ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక నిధులు కేటాయించి వాటిని పూర్తి చేయాలి.

**అన్ని నిర్మాణాలు పూర్తి చేస్తాం**

జగన్మోహన్ రెడ్డికి మైనారిటీల ఓట్లపై తప్ప వారి బాగోగులపై ఎటువంటి శ్రద్ధలేదు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనారిటీలకు ఖర్చుచేయాల్సిన రూ.5400 కోట్లు దారిమళ్లించారు.గత ప్రభుత్వంలో మసీదుల నిర్మాణం, మరమ్మతులకు సాయమందించాం. వైసీపీ వచ్చాక షాదీఖానాల నిర్మాణాలను గాలికొదిలేసింది.గతంలో ఎన్నడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీలపై దాడులు పెరిగాయి.నర్సరావుపేటలో మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడిన ఇబ్రహీంను దారుణంగా నరికి చంపారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కారంపూడి షాదీఖానా నిర్మాణం, ఖబరిస్థాన్ ప్రహరీగోడ నిర్మాణాలను పూర్తిచేస్తాం.

## ఉద్యోగావకాశాలు కల్పించాలి:

**నిరుద్యోగ యువకులు**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి చెన్నకేశవస్వామి గుడివద్ద నిరుద్యోగ యువకులు లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాచర్ల నియోజకవర్గం పల్నాడులో ఎంతో వెనకబడింది. ఉన్నత చదువులు పూర్తైనా జాబ్ నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. టీడీపీ హయాంలో వచ్చిన కంపెనీలు కూడా వైసీపీ వచ్చాక పక్క రాష్ట్రాలకు వెళ్తున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు ఏర్పాటుచేసి, మా ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి.ఈ ప్రభుత్వం నిరుద్యోగులను చిన్నచూపు చూస్తోంది.నిరుద్యోగ భృతి కల్పించి ఆదుకోవాలి.

**ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం**

అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని నిరుద్యోగులను మోసంచేసిన నయవంచకుడు జగన్మోహన్ రెడ్డి.నాలుగేళ్లుగా ఎటువంటి జాబ్ నోటిఫికేషన్లు లేకపోవడంతో 470మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు.జగన్ అండ్ కో జె-ట్యాక్స్ బెదద తట్టుకోలేక పరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్నాయి.అమరరాజా, జాకీ, కియా అనుబంధ సంస్థలలతోపాటు తాజాగా ఫాక్స్ కాన్ కూడా వెళ్లిపోయింది. టిడిపి అధికారంలోకి రాగానే ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి రంగాల ద్వారా 20 లక్షల ఉద్యోగాలిస్తాం.ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులకు యువగళం నిధి కింద 3వేల రూపాయల భృతి ఇస్తాం.ప్రతిఏటా జాబ్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేస్తాం.

## తీవ్రంగా తాగునీటి సమస్య:

**కారంపూడి మండల ప్రజలు**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి ఎన్ఎస్ పి కెనాల్ వద్ద కారంపూడి మండల ప్రజలు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. కారంపూడి మండలంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. రోడ్లు కూడా అధ్వాన్నంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.మండల పరిధిలో చాలా మంది ఇళ్లులేని పేదలున్నారు..వారికి పక్కా ఇళ్లు నిర్మించాలి.అనధికార కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మీరు అధికారంలోకి వచ్చాక మా మండల సమస్యలు పరిష్కరించండి.

**ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీరు**

తమను ఎన్నుకున్న ప్రజలకు గుక్కెడు నీరందించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉంది. మాచర్ల నియోజకవర్గంలో నీళ్లుపారించడం చేతగాని ఎమ్మెల్యే పిన్నెల్లి రక్తం పారిస్తున్నాడు.జల్ జీవన్ మిషన్ పథకం అమల్లో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది. కేంద్రం ఇచ్చే నిధులను కూడా ఉపయోగించుకోలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం.టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీటిని అందిస్తాం. గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు వస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక రోడ్లపై తట్టమట్టి పోయలేదు.అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాం.ఇల్లులేని ప్రతిపేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. గ్రామాల్లో సైతం నిరంతర విద్యుత్ సరఫరా చేస్తాం.

## లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేయాలి :

**పేటసన్నిగండ్ల రైతులు**

మాచర్ల నియోజకవర్గం పేటసన్నిగండ్ల రైతులు నారా లోకేష్‌ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు.గత ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రూ.3.80కోట్లతో పనులు ప్రారంభించారు. కానీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పూర్తైతే 1250 ఎకరాలకు సాగునీరు అందుతుంది. మంచినీటి చెరువుకు కూడా నీరు సరఫరా అయి తాగునీటి సమస్య తీరుతుంది.మీరు అధికారంలోకి వచ్చాక లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి మా గ్రామకష్టాలు తీర్చండి.

**రైతుల కష్టాలు తొలగిస్తాం.**

ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేని దివాలాకోరు ప్రభుత్వం కొత్తపథకాల నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదు.టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294 కోట్లు ఖర్చే చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఖర్చుచేసింది కేవలం రూ.22 వేల కోట్లు మాత్రమే.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నమయ్య ప్రాజెక్టు, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకు పోయాయి.ఆయా ప్రాంతాల్లో పాడైపోయిన గేట్లను బాగుచేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. టీడీపీ అధికారంలోకి రాగానే తాగు, సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తాం. పేటసన్నిగండ్లలోని లిఫ్ట్ ఇరిగేషన్ ను అధికారంలోకి వచ్చాక పూర్తి చేసి, రైతుల కష్టాలు తొలగిస్తాం.

## వైద్య సౌకర్యాలు కల్పించాలి: మాచర్ల నియోజకవర్గ ప్రజలు

సన్నగండ్ల గ్రామంలో మాచర్ల నియోజకవర్గ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.గతంలో ప్రఖ్యాతిగాంచిన పల్నాడు..ఇప్పుడు కనీస వైద్య సౌకర్యాలకు నోచుకోలేదు.రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు ఏ చిన్న అనారోగ్యానికి గురైనా గుంటూరు లేదా నర్సరావుపేట వెళ్లాల్సివస్తోంది.దీంతో సరైన వైద్యం అందక మార్గమధ్యలోనే ప్రాణాలు పోతున్నాయి. ఈ ప్రాంతంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి.

**మాచర్లలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వైద్య,ఆరోగ్యశాఖ పూర్తిగా నిర్వీర్యమైంది.పెద్దసుపత్రుల్లో సైతం కనీస సౌకర్యాలను ఏర్పాటు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది.టీచింగ్ ఆసుపత్రుల్లో సైతం సూదులు, గాజుగుడ్డ అందుబాటులో ఉండటం లేదు. రూ.1200 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్ లో పెట్టడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందడం లేదు.అధికారంలోకి వచ్చాక మాచర్లలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడతాం.










# గగన లోకాలకు గద్దర్

## బోధి విద్యాలయంలో ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు



- బోధి విద్యాలయంలో ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు
- ఎల్బీ స్టేడియం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర
- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్: ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ అంత్యక్రియలు సోమవారం సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నగరం అల్వాల్‌లోని మహాబోధి విద్యాలయ ఆవరణలో వేలాది అభిమానుల సమక్షంలో గద్దర్ అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. అంతకు ముందు గద్దర్‌ను కడసారి చూపునకు రాజకీయ, సినీ ప్రముఖులు, కళాకారులు తరలివచ్చారు. అంతిమయాత్రలో వేలాదిమంది అభిమానులు పాల్గొని అశ్రు నయనాల మధ్య తుది వీడ్కోలు పలికారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం నుంచి వేలాది మంది అభిమానులు పార్థివదేహాన్ని అనుసరించగా ఆయన అంతిమయాత్ర సాగింది. పోలీసుల గౌరవ వందనంతో గన్ పార్క్‌కు అంతిమ యాత్ర బయలుదేరింది. జోహార్ గద్దర్ అంటూ అభిమానులు, సన్నిహితులు, అనుచరులు నినదించారు. ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివదేహానికి సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ, కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, తెలంగాణ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస యాదవ్, ఇంద్రకరణ్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, రావుల చంద్రశేఖరరెడ్డి, టీడీపీ నాయకుడు పరిటాల శ్రీరామ్, సినీ ప్రముఖులు మంచు మోహన్‌బాబు, మంచు మనోజ్, కొణిదెల నాగబాబు, నీహారిక, అలీ, తదితరులు నివాళులర్పించారు. పార్థివదేహాన్ని ఎల్బీ స్టేడియం నుంచి తొలుత అమరవీరుల స్థూపానికి తీసుకెళ్లారు. అక్కడ అయన భౌతికకాయానికి వేలాది మంది కళాకారులు, గద్దర్ అభిమానులు నివాళులు అర్పించారు. గన్ పార్క్ అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం, ట్యాంక్ బండ్ మీదుగా అల్వాల్ లోని అయన నివాసం వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లించారు. అయున నివాసంలో గద్దర్ పార్థివ దేహాన్ని కాసేపు ఉంచారు. అక్కడ ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దర్‌కు నివాళి అర్పించారు. అనంతరం గద్దర్ స్వయంగా ఏర్పాటు చేసిన బోధి విద్యాలయంలో గద్దర్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి.

గద్దర్‌గా జనం గుండెల్లో నిలిచిపోయిన ఆయన అసలు పేరు గుమ్మడి విఠల్‌రావు (76). గత జూలై 20వ తేదీన ఛాతీ నొప్పితో అమీర్‌పేట అపోలో స్పెక్ట్రా ఆసుపత్రిలో ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జి అవుతారని భావిస్తుండగా.. అభిమానులను విషాదంలో ముంచెత్తుతూ లోకం వీడారు. గద్దర్‌కు గురువారం బైపాస్ సర్జరీ చేశామని అపోలో స్పెక్ట్రా సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ దాసరి ప్రసాదరావు తెలిపారు. గద్దర్ చాలాకాలంగా ఊపిరితిత్తులు, మూత్రాశయ సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. అదివారం బీపీ పెరగడంతో పాటు షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పడిపోయాయని, పలు అవయవాలు విఫలమవడం, వయోభార సమస్యలతో మృతి చెందారని ప్రకటించారు.

ఉమ్మడి మెదక్ జిల్లా తూప్రాన్ అయన స్వస్థలం. 1966లో హైదరాబాద్ నగరానికి వచ్చారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితులై ఇంజనీరింగ్ చదువు రెండో ఏడాదిలో మానేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు.

అర్ట్స్ లవర్స్ నిర్వాహకుడు బీ నరసింగరావుతో పరిచయం ఆయన జీవితంలో ఒక మలుపు. అప్పటికే సమాచార పౌరసంబంధాల శాఖ తరపున ప్రజల్లో చైతన్యం కోసం వివిధ అంశాలపై గద్దర్ పాటలు పాడేవారు. గద్దర్ పాట ప్రత్యేకతను గుర్తించిన నరసింగరావు పలు ప్రత్యేక ప్రదర్శనలు ఇప్పించారు. తర్వాత ఆయన అల్వాల్‌లోనే స్థిర పడ్డారు. విఠల్‌రావు రాసిన తొలి పాటల అల్బమ్ 1971లో గద్దర్ పేరుతో విడుదలైంది. తరువాత అదే ఆయన పేరుగా మారింది.



### జననాట్యమండలి వ్యవస్థాపక సభ్యుడిగా.. విప్లవోద్యమానికి కొత్త ఊపు ఇచ్చారు.

కొంత కాలం అజ్ఞాతవాసంలో గడిపిన తరువాత, ప్రజా జీవితంలోకి వచ్చిన సందర్భంగా హైదరాబాద్ నిజాం కాలేజీలో జరిగిన సభకు లక్షలాది మంది హాజరు కావటం అయనపై సామాన్య జనంలో ఉన్న అభిమానానికి నిదర్శనంగా చెప్పుకుంటారు. తెలంగాణ చరిత్రలో గద్దర్‌ది ఒక ప్రత్యేకమైన స్థానం. ఘనమైన తెలంగాణ చరిత్ర ఉన్నంత వరకు అందులో ఆయన స్థానం సుస్థిరంగా ఉండిపోతుంది. తన పాటలతో కోట్లాది మందిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప నాయకుడు గద్దర్. అయన వస్తున్నారంటేచాలు... సభా ప్రాంగణాలు జనాలతో కిక్కిరిసిపోయేవి. 1978 సెప్టెంబర్ 9న జగిత్యాలలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభ కావచ్చు, 1990మే 5,6 తేదీల్లో వరంగల్‌లో జరిగిన రైతుకూలీ మహా సభలు కావచ్చు... అయనకు ఉన్న జనాకర్షణకు సజీవ సాక్ష్యాలు. రైతుకూలీ మహా సభల్లో గద్దర్ పాడిన జై బోలేరే... జై బోలేరే... అన్నలందరికీ జై బోలో.. అనే పాట ఎంతో జనాదరణ పొంది సామాన్య జనం నోళ్లలో ఎన్నో ఏళ్లు నానింది. పాటను ఉద్యమ బాట పట్టించిన గద్దర్ కోట్ల మంది అభిమానాన్ని చూరగొన్న విప్లవ గాయకుడు. బండెనక బండి కట్టి, పొడుస్తున్న పొద్దు మీద, భద్రం కొడుకో, నీ పాదం మీద పుట్టుమచ్చనై.. ఇలా ప్రతి పాట ప్రజలను మరో లోకంలోకి తీసుకెళ్లి, ఆయనతో కలిసి చిందేయించింది. అయన ప్రతి అక్షరం ఒక ధిక్కార స్వరం. ఆయన పాటంటే పెత్తందార్లకు వెన్నులో వణుకే. యువతకు స్ఫూర్తిమంత్రమే.

ప్రజాయుద్ధనౌక గద్దర్ హఠాన్మరణం పట్ల రాజకీయ, సినీ, సాహిత్య రంగాల ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కన్నుమూత తీరని లోటని పేర్కొన్నారు.

ప్రజాయుద్ధనౌక గద్దర్ హఠాన్మరణం పట్ల రాజకీయ, సినీ, సాహిత్య రంగాల ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కన్నుమూత తీరని లోటని పేర్కొన్నారు. భౌతికంగా గద్దర్ లేకపోయినా ఆయన పాట ప్రజల హృదయాల్లో శాశ్వతంగా ఉంటుందన్నారు.

ప్రతి పాటను సందేశంగా మలిచి జీవితాంతం ప్రజలను ఆకట్టుకునేలా ఆడి పాడటం సాధారణ విషయం కాదు. గద్దర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. వారి కుటుం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా.

**- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

తన ఆట పాటలతో ప్రజల్లో స్వరాష్ట్ర చైతన్యాన్ని నింపిన గద్దర్.. ప్రజాయుద్ధ నౌకగా అందరి హృదయాల్లో నిలిచారు. అయన మరణంతో యావత్ తెలంగాణ గొప్ప ప్రజా కవిని కోల్పోయింది. ప్రజా కళలు, ఉద్యమాలకు గద్దర్ చేసిన సేవలు మరవలేనివి. అయన లేని లోటు పూడ్చ లేనిది. సాధారణ బుర్రకథ కళాకారుడుగా ప్రారంభమైన అయన కళాజీవితం, విప్లవ రాజకీయాలతో మమేకమై,తెలంగాణ పాటకు ప్రపంచ ఖ్యాతి తెచ్చింది. రాష్ట్ర సాధన ఉద్యమంలో తన పాట ద్వారా ప్రతి పల్లెకూ భావజాలవ్యాప్తి చేశారు.

**- తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్**

తన పాటలతో ప్రజాచైతన్యానికి ఎనలేని కృషి చేసిన ప్రజా యుద్ధ నౌక గద్దర్. ఆయన మృతితో ప్రజా ఉద్యమాల్లో, పౌర హక్కుల పోరాటాల్లో ఒక శకం ముగిసింది.

**- టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు**

గద్దర్ ఆకస్మిక మరణం ఆవేదన కలిగించింది. తెలంగాణ పట్ల గద్దర్‌కున్న ప్రేమ అణచివేతకు గురైన ప్రజానీకం కోసం నిరంతరం పోరాడేలా అయునను ప్రేరేపించింది. గద్దర్ స్ఫూర్తి ఎల్లప్పుడూ చైతన్యపరుస్తూనే ఉంటుంది.

**- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ**

ప్రజల పాటకి, ఉద్యమ గీతానికి జోహార్... గద్దర్ అమర్ రహే...

**- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్**

గద్దర్ మృతితో ప్రశ్నించే స్వరం మూగ బోయిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రజా గాయకుడు గద్దర్ మరణం పట్ల సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావులు సంతాపం ప్రకటించారు. ఆయన మరణం అభ్యుదయ సాహిత్య లోకానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు.

వారి గళం అజరామరం. ఏ పాట పాడినా, దానికో ప్రజాప్రయోజనం ఉండేలా గొంతెత్తి పోరాడిన ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్నకు లాల్‌సలాం!

**- సినీ నటుడు చిరంజీవి**

గద్దరన్నా.. నువ్వు నా జీవితకాల జ్ఞాపకం.. నీ గానం.. తెలంగాణ వేదం.. నీ గజ్జె.. తెలంగాణ గర్జన.. నీ గొంగడి.. తెలంగాణ నడవడి.. నీ గొంతుక.. తెలంగాణ ధిక్కార స్వరం.. నీ రూపం.. తెలంగాణ స్వరూపం.. గద్దరన్నా.. నువ్వు నా జీవితకాల జ్ఞాపకం.. నీ మరణం.. నా గుండెకు శాశ్వత గాయం

**- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

### విప్లవ జోహార్లు: రాజకీయ ఖైదీల విడుదల కమిటీ

సుదీర్ఘకాలం ప్రజా ఉద్యమాల్లో పనిచేసిన గద్దర్ మృతి పీడిత ప్రజలకు తీరనిలోటని రాజకీయ ఖైదీల విడుదల కమిటీ పేర్కొంది. అదివారం ఆ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి బల్ల రవీంద్రనాథ్ ఓ ప్రకటన చేశారు. "రాజకీయ ఖైదీల విడుదల కమిటీకి గద్దర్ గౌరవ సలహాదారుగా ఉంటూ అనేక మంది విడుదలకు కృషి చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరం. మేం అయనకు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. ప్రభుత్వాల అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ తను మార్చుకున్న రాజకీయ పంథాలోనే ఫాసిజంపై గద్దర్ పోరాటం చేస్తున్నారు" అని రవీంద్రనాథ్ గుర్తు చేశారు.

చైతన్యరథం



# భూమ్యాకాశాలే హద్దులుగా

# వికసిస్తున్న అక్రమ 'రోజా' పుష్పం

- తానిచ్చిన చెక్కులు బౌన్స్ అయిన నాటి పరిస్థితి
- 17 విలాసవంతమైన విల్లాలు, పలు లగ్జరీ కార్లు నేటి స్థితి
- మధ్యలో ఏం జరిగింది?
- పంచ్ డైలాగులతో జగన్ మెప్పుతో మంత్రి పదవి
- అక్రమార్జన వరదలై పారుతోంది

ఒకప్పుడు డబ్బులు లేక తానిచ్చిన చెక్కు బౌన్స్ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడిన స్థాయి నుంచి.. నేడు కోట్ల మేరకు చెక్కులిచ్చే స్థాయికి వికసించి పలు పట్టణాలు నగరాల్లో విలాస వంతమైన విల్లాల్లో నివసించే స్థాయి. సొంత కార్లు లేక నాడు బాడుగ కారుల్లో ప్రయాణించే స్థితి నుంచి నేడు పలు లగ్జరీ కార్లలో విహరించే స్థోమత. ఇంత భారీ వికాసం ఎలా సాధ్యం? అది సాధించిందెవరు?

ఈ విజయగాధను తెలిసినవారు ముక్కున వేలువేసుకుంటారు. నివ్వెరపోతారు. అంతటి ఘన విజయానికి మార్గాలేమి టని ఆశ్చర్యపోతారు. ఈ భారీ పరిణామం సక్రమ మార్గాలవల్ల అనతికాలంలో వీలు కాదు. వక్ర మార్గాల ద్వారానే వీలౌతుంది. అంతగా వికసించిన పుష్పం నేడు జగన్ రెడ్డి కొలువులో మంత్రిగా వెలుగుతున్న ఆర్.కే.రోజారెడ్డి.

## నేటి రోజా పుష్పం ఆస్తి రేఖలు

హైదరాబాద్‌లో 10 విలాసవంతమైన విల్లాలు (నిజాంపేటలో 4, జూబ్లీహిల్స్‌లో 3, కృష్ణానగర్‌లో 2, షాద్ నగర్‌లో 1)

చెన్నైలో మరో 3 విల్లాలు, బెంగళూరులో 2, తిరుపతిలో 1, నగరిలో మరో 5

ఆనాడు బాడుగ కార్లలో తిరిగిన రోజా రెడ్డి నేడు 20 కార్లకు అధిపతి. ఇటీవలే తనయుడి కోసం దాదాపు రూ.2 కోట్ల విలువ చేసే జర్మన్ లగ్జరీ కారును కొన్నారు. జీఎల్ఎస్ 400 డి మెర్సిడీస్ బెంజ్‌తో పాటు 4 ఫార్చ్యూనర్‌లు, 5 బీఎండబ్ల్యూలు, 4 ఇన్నోవాలు, మరికొన్ని ఇంపోర్టెడ్ కార్లు రోజా, కుటుంబ సభ్యుల అవసరాలకు సదా అందుబాటులో ఉంటాయి. జగన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రగతికి ఇదొక బలమైన ఉదాహరణ అనుకోవచ్చా?

## పంచ్ డైలాగులు - పచ్చిగా అక్రమార్జన

సినిమా అనుభవంతో హావభావాలు పలికించగలిగిన రోజా పుష్పం పంచ్ డైలాగులతో రాజకీయ ప్రత్యర్థులమీద విరుచుకుపడుతూ, నిరంతరం జగన్నామస్మరణ చేస్తూ ముఖ్యమంత్రి మెప్పుతో మంత్రి పదవి పొంది ఆయన్నే ఆదర్శంగా తీసుకుని అడ్డగోలుగా అవినీతికి పాల్పడి హద్దులు లేకుండా వికసించింది. అందుకు ఈ పుష్పం ఎంచుకున్న మార్గాలు:



1. నగరి నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల నుండి పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పనుల్లో 10 శాతం చొప్పున రోజా ట్యాక్స్
2. వ్యవసాయ భూమిని ఇతర అవసరాలకు మార్చాలంటే ఎకరాకు రూ.5 లక్ష లు చొప్పున ప్రత్యేక పన్ను
3. అసైన్డ్, చుక్కల భూములు, వంక పోరంబోకు భూముల్లో ఇష్టాను సారంగా మట్టి దోపిడీ.
4. చెరువుల్లో పూడిక తీసిన మట్టిని కూడా కోట్ల రూపాయల మేరకు అమ్మకం.
5. ఏ గ్రామంలోనైనా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రూ.50 వేలు, బోరు బావితవ్వుకోవాలంటే రూ. లక్షను పుష్పానికి పరిమళంగా సమర్పించుకోవాలి.
6. ఊరూరా బెల్ట్ షాపుల ద్వారా భారీగా మద్యాన్ని అమ్మించి కమీషన్లు
7. మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా.. తమిళనాడుకు రోజూ 60,70 టిప్పర్ల అక్రమ రవాణా.. ప్రతి టిప్పర్‌కు రోజా ట్యాక్స్.
8. కొండల్ని కరిగించటం.. భారీస్థాయిలో ఇసుక దందా.
9. అక్రమ క్వారియింగ్.. అడ్డొచ్చిన ఇళ్ల కూల్చివేతలు
10. అవసరమున్నా, లేకున్నా చెరువుల్లో పూడికతీత, కట్టల అభివృద్ధి పేరున కాసుల పంట.

ఈరోజా పుష్ప వికాసానికి సంబంధించి స్థానికతెదేపా నాయకులు సమాచారం కోసం ప్రయత్నిస్తే వైసీపీ వారే పోటీలు పడి ముందుకొచ్చి ఆ సమాచారాన్ని అందించారంటే రోజా దుర్గంధం ఏ మేరకు విస్తరించిందో అర్థమౌతోంది.

## నిత్యం విహార యాత్రలు

అసలే మంత్రి.. అందులోనూ పర్యాటక శాఖకు. అనునిత్యం టూర్లే టూర్లు. రాష్ట్ర రాజధానిలో కనిపించేది తక్కువ.. బయట ఎక్కువ. కూడబెట్టిన ఆస్తుల సంరక్షణకు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుల్లో తరచుగా కనిపిస్తారు మంత్రి. అక్రమార్జన పనిభారంతో అలసిపోయిన ఈ పుష్పం సేదతీరడానికి తరచుగా విదేశీ పర్యటనలు చేస్తారు.

## అక్రమార్జనల చిట్టా

స్థానికులు, వైసీపీ శ్రేణులు అందించిన వివరాల ప్రకారం రోజా పుష్పం అక్రమ గుబాళింపుల సంక్షిప్త వివరాలు : ఏపీఐఐసీ ఛైర్ పర్సన్‌గా నొక్కింది- రూ.236 కోట్లు. పలు విల్లాలు, కార్ల విలువ రూ.200 కోట్లు, పలుచోట్ల సంపాదించిన భూముల విలువ రూ.150 కోట్లు, ఇటుక బట్టీలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, పోలీస్ రెవెన్యూ యంత్రాంగం నుంచి వసూళ్లు - రూ.130 కోట్లు, క్వారీ కలెక్షన్లు రూ. 120 కోట్లు. విజయపురం కొండను మింగేసింది రూ. 78 కోట్లు, ఇసుక దోపిడీ వల్ల రూ. 90 కోట్లు, గ్రావెల్ దోపిడీ వల్ల రూ.48 కోట్లు, టూరిజం మంత్రిగా ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీల నుండి కొట్టేసింది రూ.35 కోట్లు. ఇలాంటి పెద్దా చిన్న దోపిడీలు ఇంకా ఎన్నెన్నో.

ఇంత భారీగా వెనకేసుకున్న అలనాటి హీరోయిన్ ఈ దొంగ సొమ్ముతో సినిమా రంగంలో పెట్టుబడులు పెడుతోంది. మూడు భారీ సినిమాలకు డైమెండ్ రాణి రోజారెడ్డే నిర్మాతట.

ముఖ్యమంత్రి ప్రాపకంతో తన అవినీతి సామ్రాజ్యాన్ని హద్దులు లేకుండా విస్తరించుకుంటూ ముఖాన చెరగని చిరునవ్వుతో తనకు ఈ విషయంలో బాసే ఆదర్శమని నిర్భీతిగా చెప్పుకుంటూ జగన్ అవినీతి పాలన దుర్గంధాన్ని వెదజల్లుతోంది ఈ రోజా పుష్పం.



## దోపిడీ ముఠా

రోజా భర్త సెల్వమణితోపాటు ఆమె పీఏలు కూడా షాడోలుగా వ్యవహరిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. సోదరుడు రాంప్రసాద్ రెడ్డికి కేటాయించ బడిన విధులేమంటే... సెటిల్మెంట్‌లు, అక్రమ క్వారీల నిర్వహణ, ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా బాధ్యత.. అక్కకు బినామీ. మరో సోదరుడు కుమారస్వామిరెడ్డి రెండు మండలాలకు బాధ్యత వహిస్తూ సెటిల్‌మెంట్‌లు, కాంట్రాక్టర్ల వద్ద నుంచి వసూళ్లు, పోస్టింగులతోపాటు రెవెన్యూ వ్యవహారాలు చూస్తుంటాడు.

ఒకప్పుడు అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన నగరి మున్సిపాలిటీ ఖజానా రోజా పుష్ప వికాసానికి బలై ఖాళీ అయింది. అవసరమున్నా, లేకున్నా కాసుల కోసం పనులు చేయించి.. పారిశుద్ధ్య కార్మికులు కూడా జీతాలు చెల్లించని దుస్థితికి నగరి మున్సిపాలిటీని దిగజార్చారు.






# ముఖ్యమంత్రిగా ఉండటానికి జగన్ రెడ్డి అర్హుడేనా?

జగన్మోహన్ రెడ్డిలో దోపిడీ విధానం,అరాచకం తప్ప ఎలాంటి విశిష్టతలు లేవు. అలాంటి జగన్ రెడ్డి ఏకంగా ముఖ్యమంత్రి పదవి చేపట్టడంతో అది పిచ్చోడి చేతిలో రాయి అయింది. కనీసం మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా లేని వ్యక్తి ముఖ్యమంత్రిగా పాలన ఎలా చేస్తారో అన్న సందేహాలను నిజం చేశారు ఆయన. పరిపాలన ఎలా చేయాలో ముఖ్యమంత్రిగా ఎలా వ్యవరించకూడదో కొందరు నేర్చుకొంటారు. కానీ జగన్ రెడ్డి మాత్రం నాలుగున్నరేళ్లుగా పరిపాలనా విధానాలపై వీసమంత కూడా నేర్చుకోలేదని జరుగుతున్న పరిణామాలను బట్టి రుజువవుతుంది. సీఎం కార్యాలయంలో చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా అధికార దుర్వినియోగం, అక్రమాలు చోటు చేసుకున్నా, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులను శాసిస్తున్నా, సియం కార్యాలయంలోనే అక్రమాలు జరిగినా పట్టించుకొనే బాధ్యత,తీరిక ముఖ్యమంత్రి జగన్‌కు లేదు. సీఎం కార్యాలయంలో మరో పెద్ద సమాంతర వ్యవస్థ నడుస్తున్నా పట్టించుకోవాల్సిన భాధ్యతలేదా? అంతచేటు ప్రజాసేవలో తరించి పోతూ ఆఫీసు వ్యవహారాలు చూసుకోలేనంత బిజీగా ఉన్నారా? పరిపాలన అంటే బటన్లు నొక్కుతూ అబద్దాలు చెబుతూ ప్రతిపక్షాలను, మీడియాను తిట్టి పోస్తే సరిపోతుందా? పాలనలో ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన ముఖ్యమంత్రి కార్యాల యం, ఆయన కార్యదర్శుల కార్యాలయాల్లో అక్రమాలు జరిగితే, సీఎం కార్యాలయంలో ఈ-ఫైలింగ్, డిజిటల్ కీలను దుర్వినియోగం చేసి అడ్డగోలు దందాలకు పాల్పడుతుంటే, దొంగలు, వసూల్ రాజాలు దోపిడీ చేస్తుంటే యావత్ రాష్ట్ర ప్రయోజనాలు ప్రమాదంలో పడుతుంటే ముఖ్యమంత్రికి, ఆయన కార్యదర్శులకు బాధ్యత లేదా? వారు ప్రజలకు జవాబుదారీ కాదా? ఈ ప్రశ్నలకు ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పగలరా? ముఖ్యమంత్రికి, ఆయన పార్టీకి చెందిన వారికి సంబంధించిన ఫైళ్లు మాత్రమే వేగంగా పరిష్కారమవుతున్నట్లు. కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు మొదలు అనేకానేక అంశాలకె ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. ప్రజాప్రయోజనాలకు సంబంధించిన కొన్ని వేల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్లు. సలహాదారుల నియామకపు ఫైళ్లు మాత్రం శరవేగంగా ఆమోదిస్తున్నట్లు సమాచారం.

అంతేకాదు ముఖ్యమంత్రి జగన్ సొంత పనుల్లోనే చాలా బిజీగా ఉంటున్నారని, బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న తన సోదరుడు అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవడం, మరోవైపు తనపై ఉన్న సీబీఐ కేసులు స్పీడు కాకుండా చూసుకోవడం వంటి అంశాలు ఆయనకు అత్యంత ప్రధానంగా మారాయి. పరి పాలనకు సంబంధించిన కీలకమైన పనులన్నీ తన కార్యాలయ అధికారులే చూసుకుంటున్నారని ఆయన భావనగా కనిపిస్తుంది. కనీసం ముఖ్యమంత్రి సచివాల యానికి కూడా పోవడం లేదు. మంత్రివర్గ సమావేశం కోసం తప్ప సచివాలయానికి రావడంలేదు. మిగిలిన సమయమంతా తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచే పాలన నడిపిస్తున్నారు. ఏ సమావేశమైనా అక్కడే జరుగుతుంది. వీలును బట్టి రెండు రోజుల కోక మొక్కుబడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తుంటారు. ఆ సమావేశంలో కూడా ఆయన ఏం మాట్లాడారో వీడియోను అనేక సార్లు పరిశీలించి ఎడిట్ చేశాక గానీ మీడియాకు విడుదల చేస్తారు. నాలుగేళ్ల పాలనలో ఏ ఒక్కరోజూ ఫైళ్ల పరిష్కారంపై సీఎం సమీక్ష నిర్వహించలేదు. కలెక్టర్లు, విభాగాధిపతులు, కార్యదర్శుల స్థాయిలో, ఇంకా తన కార్యాలయంలో ఫైళ్లు ఏ మేరకు పెండింగ్‌లో ఉన్నాయి? పరిశీలన ఎలా జరుగుతోంది? వంటి వాటిపై ముఖ్యమంత్రిగా ఏనాడు దృష్టిపెట్టిన పాపాన పోలేదు.

సీఎం సొంత పనులపై బిజీగా ఉంటూ, ఈ-ఫైళ్లు పెద్దగా చూడటం లేదనుకున్నారో ఏమో కానీ ఆయన కార్యాలయ సిబ్బంది సీఎం ఈ-ఫైల్ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను ఉపయోగిస్తున్నారు. కోటి, రెండు కోట్ల రూపాయల బిల్లులున్న ఫైళ్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఉద్యోగుల ప్రత్యేకించి ఉపాధ్యాయుల బదిలీలు, పోస్టింగ్ సిఫారసులు వంటి ఫైళ్లను ముఖ్యమంత్రి పేరిట సిబ్బందే ఆమోదించడం దారుణం. ఒకరిద్దరితో మొదలైన ఈ దొంగ వ్యవహారం సీఎం కార్యాలయంలో పనిచేసే అధికారుల కుటుంబీకులను కూడా భాగస్వాముల్ని చేసేవరకు వెళ్లింది. గడిచిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి లాగిన్‌లో ఆయన కార్యదర్శుల కార్యాలయాల్లో వందల ఫైళ్లు సెటిల్ చేసినట్లు సమాచారం. సీఎం కార్యాయంలో జగన్ చేయాల్సిన పనిని, అయన కార్యదర్శుల పనిని కూడా కిందిస్థాయి అధికారులు, సిబ్బందే చేస్తున్నారు అంటే ఇంక ముఖ్యమంత్రి ఎందుకు? ఎవరికోసం?

అప్పులు తెచ్చిపంచడానికి, బటన్ నొక్కడానికి, అబద్దాలు చెప్పడానికి అయితే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవసరమా? మంత్రివర్గం, సలహాదారులు అవసరమా? ఐ ఏ ఎస్ అధికారులు కూడా ఆస్తులు అమ్మి, అప్పులు తెచ్చి,బటన్లు నొక్కి అబద్దాల ప్రకటనలతో రాష్ట్రాన్ని పరిపాలించగలరు,జగన్ తరహా పరిపాలన చెయ్యాలంటే మంత్రి వర్గం, సలహాదారులు, పి.ఏలు, పీఎస్‌లు, అవసరం లేదు.మంత్రి వర్గం నిర్వహణంకు ఖర్చు ఉండదు. జగన్ రెడ్డి చేస్తున్న పరిపాలన కూడా అదే. ప్రభుత్వ ఆస్తులు అమ్మడం, అప్పులు తెచ్చి పంచి పెట్టడం, బటన్‌లు నొక్కడం, అబద్దాల ప్రకటనలు ఇవ్వడం తప్పకొత్తదనం ఏముంది? కింది స్థాయి అధికారులు, ఆయన కార్యదర్శుల కార్యాలయాల్లో వందల ఫైళ్లు సెటిల్ చేయ్యడం. సీఎం కార్యాయంలో జగన్ చేయాల్సిన పనిని, ఆయన కార్యదర్శుల పనిని కూడా కిందిస్థాయి అధికారులు, సిబ్బందే చెయ్యడం అంటే ఇదేనా మీరు చెప్పిన అద్భుత పరిపాలన? పాలనలో అనుభవం లేక రాష్ట్ర సర్వతోముఖాభివృద్దికి చిన్న ప్రణాళిక వెయ్యలేదు. నాలుగున్నరేళ్ల పరిపాలనలో ఒక్క పరిశ్రమ తేలేదు. ఒక్కప్రాజెక్టు పూర్తీ చెయ్యలేదు. అసమర్థుడి ఏలుబడిలో రాష్ట్రం భ్రష్టు పోయింది. నియంతృత్వ ధోరణితో చట్టబద్ధంగా సాగుతున్న రాజధాని నిర్మాణ మహాక్రతువును కాలతన్నారు. అమరావతి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందడాన్ని భరించలేక రాష్ట్ర పురోగతిని సైతం బలి ఇచ్చారు. ఇంకా ఆరు నెలల్లో కొత్తగా చేసేది మాత్రం ఏముంది? తానూ అత్యంత ప్రతిభావంతుడిని అని, గొప్ప వ్యాపార వేత్తను గనుక వ్యాపారవేత్తలు తన సంస్థల్లో పెట్టుబడులు పెట్టారని, తెలివితేటలు ప్రదర్శించి అసాధారణ లాభాలు గడించానని చెప్పుకొనే జగన్మోహన్ రెడ్డి నేడు ముఖ్యమంత్రిగా తన తెలివితేటలు ప్రదర్శించి రాష్ట్ర అభివృద్ధికి ఎందుకు ప్రణాళికలు వెయ్యలేదు? రాష్ట్ర ఆదాయం ఎందుకు పెంచలేక పొయ్యారు? నేడు ఒక పక్కన ప్రభుత్వ ఆస్తులు తరిగిపోతుంటే ముఖ్యమంత్రి ,అధికారపార్టీ నాయకుల ఆస్తులు ఎందుకు పెరిగిపోతున్నాయి? ఆదాయం పెంచలేక ప్రజల ఆస్తులు అమ్మెయ్యడం,అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు. చేతకాని, మతిమాలిన చర్యల మూలంగా ఆర్థిక అరాచకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అగాధంలోకి నెట్టారు. సస్యశ్యామలం చేయాల్సిన రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రభుత్వ ఆదాయాన్ని, సహజవనరులను దోపిడీ చేస్తున్నారు. అధికారాన్ని ప్రజలమేలు కొరకు కాకుండా అడ్డగోలు సంపాదనకు ఉపయోగిస్తున్నారు. రాజకీయ పైత్య ప్రకోపం ఆంధ్రప్రదేశ్ భవితను బలిపీఠం మీదకు నెట్టింది. ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దయనీయ పరిస్థితిలోకి నెట్టారు. కావునా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వుండే నైతిక అధికారం, హక్కు కోల్పోయ్యారు జగన్మోహన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో గాఢాంధకారం అలుముకొన్నది. పోలీస్ వ్యవస్థ తప్పరాష్ట్రంలో ఏ వ్యవస్థ పనిచెయ్యడం లేదు. నాలుగున్నరేళ్ల తర్వాత ఏ ప్రభుత్వానికి అయినా చెప్పుకోవడానికి ఏదో ఒక విజయం ఉంటుంది. కానీ జగన్ రెడ్డి చెప్పుకోవడానికి ఒక్క ఘనకార్యం లేదు. కావునా జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వుండటానికి అర్హుడేనా?

## మహాశక్తి పథకాలు ఎంతో లబ్ధి చేకూర్చుతాయి

**గూడూరులో మహాశక్తి పథకాలపై ఇంటింటి ప్రచారం**



గూడూరు (చైతన్యరథం): మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మినీ మానిఫెస్టోలోని మహాశక్తి పథకాలు మహిళలకు ఎంతో లబ్ధి చేకూర్చుతాయని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం గూడూరు నియోజకవర్గంలోని చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షుడు గణపర్తి.కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ సతీమణి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళల కోసం చేపట్టబోయే పథకాలను వివరించారు. ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం,దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళాభివృద్ధికి దోహదపడతాయన్నారు. టీడీపీ హయాంలో చిట్టమూరులో చేపట్టిన అభివృద్ధి పనులు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బత్తిన ప్రమీల, మాజీ ఎంపీపీ యల్లసిరి మంజులమ్మ, పార్లమెంట్ కార్యదర్శి శ్రీపతి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అబద్దానికి మానవ రూపం జగన్



- ఏ స్కీమ్ ప్రవేశపెట్టినా అందులో జగన్ స్కామ్ ఉంటుంది
- యువగళం పాదయాత్రకు మన్నవ మోహనకృష్ణ సంఘీభావం

మాచర్ల / గుంటూరు (చైతన్యరథం) : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. సోమవారం మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడి ప్రాంతంలో జరిగిన యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఆయన... లోకేష్ తో కలిసి నడిచారు. అనంతరం జరిగిన సభలో పాల్గొన్న మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... గత 177 రోజులుగా లోకేష్ ప్రజలతో మమేకమౌతు వారి సమస్యలను వింటూ ప్రభుత్వాన్ని ఎండగడుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెదుతున్నాయన్న మోహనకృష్ణ.... అబద్దానికి మానవ రూపం జగన్ అని ఎద్దేవా చేశారు. జగన్ జీవితం అంతా గోల్ మాల్ అని, ఆయన ఏ స్కీమ్ ప్రవేశ పెట్టినా అందులో స్కామ్ ఉంటుందన్నారు. దోచుకోవడం దాచుకోవడం జగన్‌కు పరిపాటిగా మారిందని ధ్వజమెత్తారు. మద్యపాన నిషేధం, ప్రత్యేకహెూదా, 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ, పోలవరం, అమరావతి నిర్మాణం, సీపీఎస్ రద్దు వంటి అనేక హామీలు ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల వైసీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అరాచక ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని, చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మోహనకృష్ణ పేర్కొన్నారు.

## పాకాలలో భవిష్యత్తుకు గ్యారెంటీ 'మహాశక్తి'



తిరుపతి (చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో "మహాశక్తి" మినీ మేనిఫెస్టో కార్యక్రమం సోమవారం టీడీపీ చంద్రగిరి నియోజకవర్గ అధ్యక్షురాలు సావిత్రి ఆధ్వర్యంలో పాకాల మండల అధ్యక్షురాలు చాముండేశ్వరి కలిసి టీడీపీ మహిళా నేతలు నిర్వహించారు. చిత్తూరు పార్లమెంటు టీడీపీ పార్టీ అధ్యక్షుడు,చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సూచనల మేర పులివర్తి సుధా రెడ్డి అధ్యక్షతన మహాశక్తి మినీ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి పదహైదు వేల రూపాయలు చొప్పున వారి తల్లి అకౌంట్లో వేస్తారని అన్నారు.ప్రతి రైతుకు ఏటా ఇరవై వేల ఆర్థిక సహాయం అందిస్తారు అని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేయచ్చునని అన్నారు. దీపం కనెక్షన్ పేరుతో ఉన్న ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ పథకాలన్నీ అమల్లోకి రావాలంటే టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని, అలాగే మన చంద్రగిరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులవర్తి నానిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# పుంగనూరు ఘటనలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయన్న వర్ల

అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరులో ఈనెల 4న జరిగిన ఘటనలపై నిజానిజాలు బయటకు రావాలంటే హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ... ఫిర్యాదు చేసేది పోలీసులే.. కేసులు నమోదు చేసేది పోలీసులే.. దర్యాప్తు చేసేది పోలీసులే.. ముద్దాయిలను అరెస్టు చేసేది పోలీసులే.. చివరకు ఛార్జ్ షీట్ వేసేది కూడా పోలీసులేనని అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్నీ పోలీసులే చేస్తే, దర్యాప్తు వందకు వంద శాతం వారికే అనుకూలంగా వుంటుంది.. ప్రత్యర్థులకు అన్యాయం జరుగుతుంది. అందుకే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కేసు విచారణ చేయించి నిజా నిజాలు వెలికితీయాలి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట మేరకు నడిచే డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ రిశాంత్ రెడ్డి దర్యాప్తు చేస్తే నిజా నిజాలు బయటపడవు.. వారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిందే చేస్తారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన ఇలాఖాలో తప్పుడు ప్రాజెక్టుల పేరిట రూ. 8 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. ఈ విషయం బయటపడుతుందనే టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనలో పోలీసులను ఉసిగొలిపారు. మండల కేంద్రమైన అంగళ్లులో వాహనాలను తగులబెట్టి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల తలలు పగులగొడితే కేసు లేదు. ములకలచెరువులో దౌర్జన్యంగా చంద్రబాబు కాన్వాయ్ పైకి దూసుకొచ్చిన వైసీపీ వారిని నిలువరింపజేసిన సీఐ సాదిక్ అలీని అభినందించాల్సింది పోయి.. ఆయనను ఆగమేఘాలపై బదిలీ చేయటం ఈ ప్రభుత్వ దగాకోరుతనానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీపై దాడి చేస్తే మామూలు కేసులు.. ఇతరులపై దాడి చేస్తే సెక్షన్ 307(హత్యాయత్నం) కేసులుగా నమోదు చేయటం ఈ కేసు విచారణ న్యాయంగా జరగదనటానికి నిదర్శనమని వర్ల రామయ్య అన్నారు.



పుంగనూరు వైసీపీ నేతలు చంద్రబాబు పర్యటనకు ముందు రోజు నుండే ఆయనను నియోజకవర్గంలో తిరగనీయబోమని సవాళ్లు చేస్తున్న వీడియోలు బహిర్గతమయ్యాయి. రాష్ట్రమంతా సోషల్ మీడియాలో చూశారు. మరి ఈ సవాళ్లు చేసిన పుంగనూరు వైసీపీ నేతల్ని ఎందుకు ముందస్తు అరెస్టులు చేయలేదు? దీనిని బట్టి పోలీసు అధికారులు పెద్దిరెడ్డి క్రిమినల్ చర్యల్లో భాగస్తులయ్యారని స్పష్టమవుతోంది. పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పీఏను హింసించి తప్పుడు స్టేట్‌మెంట్ రాయించుకొని పెద్దిరెడ్డికి అనుకూలంగా అధికారుల చేత తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారు. పెద్దిరెడ్డి క్రిమినల్ వ్యూహ రచన చేసి దాన్ని చల్లా రామచంద్రారెడ్డికి అంటగట్టే కుట్ర చేస్తున్నారని వర్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

ఘటన సమయంలో ఆ ప్రాంతంలోనే లేని వెంకటగిరి కోట వాసి రంగనాథ్‌ను ఏ-30 ముద్దాయిగా పెట్టారు.. పాలసముద్రం పోలీసు అధికారి టీ ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుంగనూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా బాబుతో పాటు 37 మందిపై అక్రమ కేసులు పెట్టారు. ఇందులో నిందితుల జాబితాలో ఏ 30గా పలమనేరు నియోజకవర్గంలోని వి. కోట మండల టీడీపీ అధ్యక్షుడు రంగనాథ్ పేరు పెట్టారు. రంగనాథ్ స్వగ్రామం అనంతపురంలో ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో ఎస్ఐ మనోహర్ అక్కడ లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు వి. కోట పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ సమయంలో రంగనాథ్ వి. కోట పోలీసు స్టేషన్ లో ఉన్నాడు. పుంగనూరులో అదే రోజు సాయంత్రం 4.45 గంటలకు పోలీసులపై దాడి చేసిన కేసులో రంగనాథ్‌ను ఏ 30 నిందితుడిగా అక్రమంగా కేసు నమోదు చేశారు. దాదాపు ఒకే సమయంలో రంగనాథ్ వి కోటలోను, అక్కడ నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పుంగనూరులో ఎలా ఉండగలరో ఎస్పీ రిశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలి. దీన్ని బట్టి చూస్తే పెద్దిరెడ్డి ఇచ్చిన పేర్లను పోలీసులు కేసులో ఇరికించినట్లు స్పష్టమవుతోందని వర్ల వివరించారు. ఇవేకాక గతంలో మద్యం రేట్లపై ప్రశ్నించిన దళిత యువకుడు ఓంప్రతాప్ పుంగనూరులో శవమై తేలాడు. బీసీ నాయకుడు రామచంద్రయాదవ్ ఇంటిని ధ్వంసం చేయించారు. జడ్జి రామకృష్ణపై అక్రమ కేసులు పెట్టించి ఆయన్ని జైలుపాలు చేశారు. ఆయన తమ్ముడి ఇంటిపై దాడి చేయించారు. ములకలచెరువు జెడ్‌పీటీసీ భర్త కొండ్రెడ్డిపై అక్రమంగా నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించారు. పెద్దఉప్పరపల్లెలో టీడీపీ సానుభూతిపరులైన రైతులకు చెందిన మామిడి చెట్లను 1500 ఎకరాల్లో పెరికించివేశారు. బల్క్ మిల్క్ సెంటర్లను మూయించి వేసి తన సొంత డెయిరీ శివశక్తి డైరీ ద్వారా రైతుల్ని దోపిడీ చేస్తున్నారు. వలిగట్ల వాగు నుంచి రోజుకు 150 ట్రక్కులు ఇసుక బెంగుళూరుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి సంబంధించిన సిగ్మా కంపెనీకి మద్యం ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టు తెచ్చుకుని దోపిడీ చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఒక మద్యం డిస్టిలరీ స్వాధీనం చేసుకుని అక్రమార్జన చేస్తున్నారు. ఇలా రూ.40 వేల కోట్లు దోపిడీ చేశారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇటీవల ఎర్రచందనం స్మగ్లర్, అలిపిరి క్లైమోర్ బాంబు పేలుడు కేసులో నిందితుడైన కొల్లం గంగిరెడ్డి ఇంటికి ఎందుకు వెళ్లి కలిశారని వర్ల ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబానికి నేర చరిత్ర వుంది గానీ టీడీపీ నేతలకు లేదు. క్రిమినల్ రాజకీయాలు, దోపిడీ రాజకీయాలు చేస్తున్నది పెద్దిరెడ్డి కుటుంబమే. వీటన్నింటిని కప్పిపుచ్చుకోవటానికి చంద్రబాబు నాయుడు పర్యటనలను అడ్డుకుంటూ.. అరాచకాలు సృష్టిస్తున్నారు. ఏదేమైనా పుంగనూరులో ఈనెల 4న జరిగిన సంఘటనపై నిజానిజాలు బయటకు రావాలంటే సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# చేనేతలను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం







- సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఎత్తేసి చేనేతల ఉసురు తీస్తున్నారు
- రాజకీయంగా ఎదిగినపుడే మన జాతిని కాపాడుకోగలం
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో నేతల ఉద్ఘాటన

అమరావతి (చైతన్యరథం): పోగుల్ని జతకలిపి బట్ట నేసి మనిషి మానాన్ని కాపాడే మహోన్నత వర్గం చేనేత వర్గం.. అలాంటి చారిత్రక నేపథ్యం కలిగిన చేనేతలు గత నాలుగేళ్లుగా అత్యంత దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.. దాడులకు గురవుతున్నారు.. హత్యలు, అత్యాచారాలతో అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారు.. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాలంటే.. అన్ని రంగాల్లో మనం ముందుకు దూసుకుపోవాల్సిందేనని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన సోమవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ.. పిరికి వాడిగా వందేళ్లు బతికే కంటే.. తెగించిపోరాడి పదేళ్లు బతికినా చాలునన్నారు. ప్రశ్నించే వారే ఉండకూడదు అనేలా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇలాంటి వారిని మనం ఎదిరించాలి. హక్కుల కోసం పోరాడాలి. 14 శాతం జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా ఎంత అవకాశాలు అందుకున్నామో గణాంకాలు తీస్తే ఆశ్చర్యం కలుగుతుంది. కాలంతో పాటు పరిగెత్తాల్సిందే. అప్పుడే మనం అన్ని రకాలుగా ముందుకు వెళ్తాం. జగన్ రెడ్డి కొత్త నాయకత్వాన్ని తయారు చేయకపోగా.. చేనేతల నుండి వచ్చే నాయకుల్ని అణచివేసేలా వ్యవహరిస్తున్నారు. అందుకు.. మొన్నటికి మొన్న ధర్మవరానికి చెందిన వ్యాపారులపై విజయవాడలో చేసిన దాడి ప్రత్యక్ష నిదర్శనం. ఇలాంటి పరిస్థితుల్ని మనం ధీటుగా ఎదుర్కోవాలి. అప్పుడే ఎదుగుతాం. మన వర్గాన్ని ముందుకు తీసుకెళ్లే అవకాశం దక్కించుకుంటాం అని పిలుపునిచ్చారు.

శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ.. చేనేతలకు గొడవ పడే మనస్తత్వం లేదు. అందుకే జగన్ రెడ్డి మనపై దాడులకు ఉసిగొల్పుతున్నారు. మంగళగిరిలో చేనేత భవనం కూల్చారు. టీడీపీ హయాంలో చేనేతల కోసం సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, పరికరాలు అందించే పథకాలుంటే.. నేడు అన్నీ రద్దు చేసి అణచివేస్తూ అవమానాలకు గురి చేస్తున్నారు. చేనేత సమస్యలపై గళం విప్పి గర్జించినపుడే మనం ముందుకు వెళ్లగలమని పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాల్ రావు మాట్లాడుతూ.. చేనేతలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ ప్రోత్సాహకాలు అవసరం. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం తర్వాత.. అతిపెద్ద మార్గం అయిన చేనేత రంగం ప్రస్తుతం దీనావస్థను ఎదుర్కొంటోంది. ప్రభుత్వం నేతన్న నేస్తం అని ప్రకటించి అన్నీ రద్దు చేయడం దుర్మార్గం. పోగుల్ని అల్లి బట్ట తయారు చేసినట్లు.. మన వర్గంలోని ప్రజలందరినీ ఏకం చేసి అభివృద్ధికి మార్గాలు వేసుకుందాం. చేనేతల కష్టాల గురించి మాట్లాడి, దత్తత తీసుకున్న ఏకైక నాయకుడు నారా లోకేష్‌ను గెలిపించుకుందాం. పవర్ లూమ్స్‌కు గతంలో ఉన్న విద్యుత్ సబ్సిడీలు కూడా దూరం చేయడాన్ని మించిన దగా ఇంకేమైనా ఉంటుందా అని ప్రశ్నించారు.

టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కాండ్రు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. నాడు గాంధీ చేనేతల్ని ప్రోత్సహించారు. తర్వాత నారా చంద్రబాబు చేనేతకు తోడుగా నిలిచారు. కానీ జగన్ రెడ్డి చేనేత రంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారానే భవిష్యత్తు ఉంటుందనే విషయాన్ని గుర్తించిన విజనరీ చంద్రబాబు. జగన్ రెడ్డి అన్నీ రద్దు చేసి, నిలిపివేసి మగ్గాన్ని మూలకు చేర్చేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.

మంగళగిరి సమన్వయకర్త నేత నందం అబద్ధయ్య మాట్లాడుతూ.. చేనేతల్ని కాపాడుకోవాలి, చేనేతలకు చేతి నిండా పనిదొరకాలనే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు పథకానికి శ్రీకారం చుట్టారు. తర్వాత చంద్రబాబు చేనేతల జీవన ప్రమాణాలు పెంచేందుకు సబ్సిడీలిచ్చి, పరికరాలిచ్చి ప్రోత్సహించారు. ఉపాధి అవకాశాలు పెంచారు. సమాజంలో వచ్చిన మార్పుల్ని అందిపుచ్చుకుంటూ.. మగ్గం గుంత నుండి బయటకు వచ్చి మార్కెట్లో ఉన్న అవకాశాల మేరకు పనితీరు మార్చుకోవాలి. అప్పుడే ఆర్థికంగా మెరుగుపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో.. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి, బీసీ ఫెడరేషన్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత వృత్తిపై ఆధారపడిన 20 మంది చేనేత కళాకారుల్ని సన్మానించారు.

# పోలవరం పూర్తి చేసేది చంద్రబాబే

**- చింతమనేని ప్రభాకర్**



దెందులూరు (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టును టీడీపీ అధినేత చంద్రబాబే పూర్తి చేస్తారని పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. చంద్రబాబుతో కలిసి పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం చింతమనేని మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టుని రివర్సులో నడిపిస్తున్నారు. ప్రాజెక్టు నిర్వాసితులకు అదనంగా రూ. 5 లక్షలు ఇస్తామని జగన్ హామీ ఇచ్చారు. అది ఏమైంది?, మేం కట్టిన పోలవరం నిర్వాసిత కాలనీలే తప్ప.. జగన్ ప్రభుత్వం ఏం కట్టలేదు. జగన్‌కు నిజాయితీ.. చిత్తశుద్ధి ఉంటే పోలవరం నిర్వాసితులకిచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. పోలవరం పర్యటన మేం పెట్టుకున్న రోజునే సీఎం జగన్ పర్యటన పెట్టుకున్నారు. ఓ దొంగలా జగన్ పోలవరం ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. 175 స్థానాల్లో వైసీపీని తుక్కు తుక్కుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చింతమనేని పేర్కొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# విద్యుత్ ఉద్యోగులపై ఉక్కుపాదంతో భారీ మూల్యం చెల్లించుకుంటారు

## జగన్‌రెడ్డికి టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు హెచ్చరిక

- అక్రమ అరెస్టులు.. గృహనిర్బంధాలతో నష్టపోయేది ముఖ్యమంత్రే
- విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేవరకు, టీడీపీ వారికి అండగా నిలుస్తుంది



అమరావతి (చైతన్యరథం): న్యాయమైన డిమాండ్ల సాధన కోసం విద్యుత్ ఉద్యోగులు తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అణచివేయడానికి ప్రభుత్వం ఆదివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగ సంఘాల నేతల ముందస్తు అరెస్టులు, అక్రమ నిర్బంధాలు మొదలుపెట్టిందని, ఏం చేసైనా సరే విద్యుత్ శాఖ ఉద్యోగులు రోడ్లపైకి రాకూడదన్న ఏకైక లక్ష్యంతో సర్కారు వారిపై ఉక్కుపాదం మోపుతోందని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు విమర్శించారు.

మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగుల ఉద్యమం తీవ్రరూపం దాలిస్తే, దాని ప్రభావంతో జగన్ సర్కారు ఉక్కిరిబిక్కిరి అవడం ఖాయమన్నారు. ఇతర ఉద్యోగుల ఉద్యమాలు, ధర్నాలు ఒకెత్తు అయితే విద్యుత్ ఉద్యోగుల సమ్మెలు, ఆందోళన మరో ఎత్తని ముఖ్యమంత్రి తెలుసుకోవాలి. విద్యుత్ ఉద్యోగులకు 2022, ఏప్రిల్ 1వ తేదీన ఇవ్వాల్సిన పీఆర్సీని ముఖ్యమంత్రి ఇంతవరకు ఖరారు చేయలేదు. ఎందుకు చేయలేదో ప్రభుత్వం సమాధానంచెప్పాలి. తప్పు ప్రభుత్వం వైపు పెట్టుకొని ఉద్యోగుల గొంతునులిమే ప్రయత్నాలు చేస్తే మొదటికే మోసం వస్తుందని ముఖ్యమంత్రి తెలుసుకుంటే మంచిది. టీడీపీ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు 25శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ ఇచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దాన్ని తప్పుపట్టిన జగన్ రెడ్డి, వారికి అవిచేస్తాను.. ఇవి చేస్తానని ఎన్నోహామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ పక్కన పెట్టి, నేడు మూడు డీఏలకు ఒక డీఏ, 7 శాతం ఫిట్‌మెంట్ ఇస్తానని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఎన్నికల ప్రచారంలో వారికిచ్చిన హామీలను జగన్ రెడ్డి ఒకసారి గుర్తుచేసుకుంటే మంచిది. విద్యుత్ శాఖ ఉద్యోగుల్ని ముఖ్యమంత్రి తన అధికార మదంతో అణచివేస్తుంటే, ఆ శాఖ మంత్రి ఎక్కడున్నారో కూడా తెలియడంలేదు. తనశాఖ ఉద్యోగులు రోడ్లపైకి వస్తే మంత్రి స్పందించకపోవడం సిగ్గుచేటు. తమకు రావాల్సిన పీఆర్సీ, ఇతర బకాయిలు, డిమాండ్లపై విద్యుత్ ఉద్యోగులు మాట్లాడకూడదా.. వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలని అశోక్‌బాబు ప్రశ్నించారు.

### పీఆర్సీ వేశామని గొప్పలు చెప్పుకోవడమా?

ఈ ఏడాది జూలై 1వ తేదీ నుంచి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులందరికీ పీఆర్సీ వేసినట్టు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చంకలు గుద్దుకుంటున్నారని అశోక్‌బాబు విమర్శించారు. పీఆర్సీ వేసిన ప్రభుత్వం, ఏకంగా పీఆర్సీ మొత్తం చెల్లించేసినట్టు డబ్బాలు కొట్టుకోవడం సిగ్గుచేటు. 2022, ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఇవ్వాల్సిన పీఆర్సీపై సమాధానం చెప్పకుండా ఏవేవో కుంటిసాకులు చెబుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. కేంద్రప్రభుత్వం కరోనా సమయంలో రెండు డీఏలు ఇవ్వలేమని ఫ్రీజ్ చేసింది. కానీ ఆ సమయంలో ప్రపంచమంతా విద్యుత్ ఉద్యోగులు పనిచేశారు. దేశంలో ఎన్నివ్యవస్థలు స్తంభించినా కరోనా సమయంలో విద్యుత్ వ్యవస్థ పనిచేసింది. ప్రజలు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించారు. అలాంటప్పుడు మా డీఏలు ఎందుకు ఆపుతారని విద్యుత్ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖలోని కాంట్రాక్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, రెగ్యులర్ ఉద్యోగుల్లానే వారికి డైరెక్ట్‌గా జీతాలు ఇస్తానని గతంలో జగన్ హామీ ఇచ్చారు. నేటికీ అది నెరవేరలేదు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ ప్రకారం 180రోజులు నిర్విరామంగా పనిచేస్తే కాంట్రాక్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి. కానీ జగన్ సర్కార్ వేలమంది కాంట్రాక్ట్ ఉద్యోగుల గోడు పట్టించుకోవడం లేదు. ఆఖరికి ఉద్యోగులు దాచుకున్న జీ.పీ.ఎఫ్, ఎర్న్‌డ్ లీవ్ ఫండ్, ఉద్యోగులకు చెందిన వివిధ మార్గాల్లో రూ.12వేల కోట్ల సొమ్ముని కూడా జగన్‌రెడ్డి సర్కార్, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు బదలాయించింది. ఇంతకంటే దారుణం మరోటి ఉండదు. ఉద్యోగులకు ఇవ్వాల్సింది ఇవ్వకుండా వారు దాచుకున్న సొమ్ముని ప్రభుత్వం తన ఇష్టానికి వాడుకోవడం దుర్మార్గం. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు ఎంప్లాయిస్ సొమ్ము వాడుకునే హక్కు ఉందా? భవిష్యత్‌లో సదరు కార్పొరేషన్ ఎత్తేస్తే, ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకి ఎవరు గ్యారంటీ ఇస్తారని అశోక్‌బాబు ప్రశ్నించారు.

### విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు ఎందుకు పరిష్కరించరు?

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు, ఇబ్బందులు పరిష్కరించలేని ముఖ్యమంత్రి నాలుగేళ్లలో 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అశోక్‌బాబు దుయ్యబట్టారు. శ్లాబుల పేరుతో, సర్వీస్ ఛార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీల పేరుతో విపరీతంగా వినియోగదారుల జేబులు కొల్లగొట్టారు. ఇంతచేసి ఉద్యోగుల సమస్యలు మాత్రం పరిష్కరించడం లేదు. అటు వినియోగదారుడి వీపు విమానం మోత మోగించి, ఇటు విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయకుండా జగన్‌రెడ్డి ఏం చేయాలనుకుంటున్నారో సమాధానం చెప్పాలి? విద్యుత్ రంగాన్ని చేజేతులా సర్వ నాశనంచేసిన జగన్, చివరకు విద్యుత్ ఉద్యోగులు సమ్మెచేసే వరకు మొద్దునిద్ర పోయారు. ప్రభుత్వం వేసిన పీఆర్సీ వల్ల ఉద్యోగులకు ఒరిగేదేమీలేదు... అలానే ప్రభుత్వానికి ఒక తెల్లకాగితం తప్ప రూపాయి ఖర్చులేదు. విద్యుత్ శాఖను ప్రత్యేకంగా చూడాల్సిన ప్రభుత్వం, కేవలం ఆదాయార్జన శాఖగానే చూస్తోంది. రాష్ట్రప్రభుత్వం తక్షణమే విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీడీపీ డిమాండ్ చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగోలేకపోయినా ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారికి న్యాయం చేసింది. కానీ జగన్ సర్కార్ ప్రజల విషయంలో వ్యవహరించినట్టే ఉద్యోగుల విషయంలో నిర్దాక్షిణ్యంగా కర్కశంగా వ్యవహరిస్తోంది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో వంటివాటిని తనఖాపెట్టి అప్పులు తెచ్చిన సర్కార్, విద్యుత్ శాఖను కోలుకోవడానికి వీల్లేనంతగా దెబ్బతీసింది. స్వార్థనిర్ణయాలతో విద్యుత్ శాఖను నిర్వీర్యంచేసిన జగన్ రెడ్డి, ఉద్యోగుల్ని రోడ్డున పడేయాలని చూస్తే అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారు. ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులకు వ్యతిరేకంగా తీసుకునే చర్యలను ప్రజావ్యతిరేక చర్యలుగానే పరిగణించాల్సి వస్తుందని అశోక్‌బాబు స్పష్టం చేశారు.

# సర్వేపల్లిలో కాకాణి ఓటమి ఖాయం

## 1994 నాటి ఫలితాలు పునరావృతం కాబోతున్నాయి - సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





సర్వేపల్లి (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో సర్వేపల్లిలో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి ఓటమి ఖాయమని సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. సర్వేపల్లిలో 1994 నాటి ఫలితాలు పునరావృతం కాబోతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. సోమవారం నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ముత్తుకూరులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కామెడీ షో నిర్వహించారని, ఆయన నిర్వహించిన సభలో 100 కుర్చీలు కూడా లేవన్నారు. పార్టీలోకి చేరికల పేరుతో కామెడీలు చేస్తున్నారని అన్నారు. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాలకు చెందిన యువకులను తీసుకొచ్చి వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులకే కండువాలు కప్పి సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు సార్లు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించడంతో పాటు మంత్రిని చేసిన సర్వేపల్లి నియోజకవర్గానికి కాకాణి ఏమి చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలని రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న కాకాణి జిల్లాలో అనేక నీటి సాగు ప్రాజెక్టులను గాలికొదిలేశారని, రైతంగం సమస్యలను పట్టించుకునే తీరిక కాకాణికి లేదన్నారు. సర్వేపల్లిలో అక్రమ మైనింగ్, మద్యం తో ప్రజల జీవితాలు ఆడుకుంటున్నారని అన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత ఏర్పడింది

## మహాశక్తి చైతన్య రథయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): మహాశక్తి పేరుతో విడుదల చేసిన పథకాలు మహిళలకు ఎంతో మేలు చేస్తాయని, టీడీపీతో మహిళాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో లబ్ధి కలిగిస్తాయన్నారు. సోమవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ములుమూడి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో సానుకూలత ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. యువగళం నిధి, అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకాలు సామాన్యులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోటంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ములుమూడి గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, ఎం.పీ.టీ.సీ. ఝాన్సి, మండల కో-అప్షన్ మెంబర్ మొహిద్దీన్, మండల వైస్-ప్రెసిడెంట్ మన్సూర్,అట్ల నరసయ్య,నూరా సాహెబ్, సొడెం భాస్కర్ రావు, కృష్ణయ్య,మొహమద్ధ్ రఫీ,పవన్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కంటక పాలనను అంతమొందించాలి

- తునిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన యనమల దివ్య



తుని (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా కంటక పాలనను అంతమొందించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు, తుని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ యనమల దివ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమంలో భాగంగా తుని మండలం తేటగుంట గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి యనమల కృష్ణుడు, యనమల దివ్య పర్యటించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి దివ్యను కృష్ణుడు పరిచయం చేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి గడపకు వెళ్ళిన దివ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రాధేయపడిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడాలన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, సుపరిపాలన కోసం టీడీపీని గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం మహాశక్తి యాత్రను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు... వైసీపీ ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి... అప్రజాస్వామిక విధానాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పోల్నాటి శేషగిరిరావు, ఎస్ఎల్ రాజు, మోతుకూరి వెంకటేష్, యనమల శివరామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అప్పన రమేష్, వంగలపూడి బుజ్జి, చింతంనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గజాల చీరను అగ్గిపెట్టె సైజులో తయారు చేసిన ఘనత చేనేతలదే!

**- చేనేతలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే డా.బి.వి. వి జయనాగేశ్వర రెడ్డి**



ఎమ్మిగనూరు (చైతన్యరథం) : చేనేతల గొప్పతనం గురించి స్మరించుకుంటూ .. 'నరాలను దారాలుగా, రక్తంతో రంగులద్ది కడుపులో పేగులు ఆకలితో అల్లాడుతున్నా ఆరుగజాల చీరను అగ్గిపెట్టె సైజులో తయారు చేసిన ఘనత ఒక్క చేనేతలకు దక్కిందని, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఎమ్మిగనూరు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా. బి. వి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లా టీడిపి చేనేత విభాగం అధ్యక్షులు మాచాని శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు గతంలో చేనేతల పేరు దేశ విదేశాలలో మారుమోగినదని కానీ ఈనాడు చేనేతలు హోటల్లో, రోడ్డు పక్కన బిక్షాటన చేసుకుంటూ దుర్భర జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తరువాత చేనేత రంగం అదిపెద్దదని గుర్తు చేశారు. చేనేతల కష్టాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా గుర్తించి వారికి అన్ని విధాలా ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ టిడిపి కమిటీ అధ్యక్షా, కార్యవర్గ సభ్యులు, పట్టణ టిడిపి నాయకులు, కార్య కర్తలు, తెలుగు మహిళలు, తెలుగు యువత సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## రాచేపల్లి సచివాలయంకి ముళ్ళకంచే వేసిన గ్రామస్థులు



శింగనమల (చైతన్యరథం): రాచేపల్లి గ్రామస్థులు గ్రామ సచివాలయానికి ముళ్ళకంచే వేశారు. నాలుగు గ్రామాలు ఉన్నా పంచాయతీ కేంద్రం లో ఉన్న సచివాలయాన్ని తరలించి నిదనవాడ అనే ఒక ఊరికి సచివాలయం ఇచ్చారు. వేరే చోట ఏర్పాటు చేయటాన్ని రాచేపల్లి పంచాయతీ గ్రామస్థులు వ్యతిరేకిస్తున్నారు. సచివా లయం తరలింపు ఆపాలని డిమాండ్ చేశారు. సచివాలయం ఇక్కడే ఉంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ఓటర్ల జాబితా పై దృష్టి పెట్టాలి

**- అనుమలవీడు గ్రామ టీడీపీ శ్రేణులతో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల**



ప్రకాశం (చైతన్యరథం): రాచర్ల మండలంలోని, అనుమలవీడు గ్రామంలో సోమవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం శ్రేణులతో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్నివర్గాల ప్రజల భవిష్యత్తు కోసం ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించాలని, నాడు తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేయాలనీ, ప్రతీ బూత్ లోని ఓటర్ల జాబితా పై దృష్టి పెట్టాలని, ఓటర్ వెరిఫికేషన్‌లో పాల్గొని అవకతవకలు లేకుండా చూడాలన్నారు, ప్రతీ బూత్‌లోని ఓటర్ల జాబితా సమగ్ర సమాచారం తెలుసుకొని, ప్రతీ బూత్‌లో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### వైసీపీ ప్రభుత్వంలో..

# ప్రశ్నార్థకంగా మారిన కార్మికుల మనుగడ



- జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించకుంటే ప్రమాదం
- మచిలీపట్నంలో టీఎన్ టీయూసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష కార్మిక సంఘం భేటీ

మచిలీపట్నం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టీఎన్‌టీయూసీ మచిలీ పట్నం పార్లమెంటు అధ్యక్షులు శివయ్య, మచిలీ పట్నం నియోజకవర్గ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు అధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర టీన్ టీయూసీ అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు అధ్యక్షతన సోమ వారం జరిగింది. ఈ సమావేశంలో మాజీమంత్రి, పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన నాయకులు బండి రామ కృష్ణ, మాజీ ఉపసభా పతి బూరగడ్డ వేదవ్యాస్, బీసీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బల్లయ్య, ఎఐటియుసి నాయకులు ఫిలిప్స్, టీస్సీ నాయకులు బాలాజీ, పెయింటర్ వర్కర్స్ యూని యన్ అధ్య క్షులు అరేపల్లి సాయిబాబు, టూవీలర్ మెకానిక్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్య క్షుదు సుబ్బారావు, ఇంజనీర్స్ అసోసి యేషన్ ఛైర్మన్ మురళి మరియు ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక పాలసీని రద్దు చేసి 40 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను రోడ్డుపడేశారని టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు ధ్వజమెత్తారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన దాదాపు రూ.1,800 కోట్లు నిధులు మళ్లించి కార్మికులను రోడ్డున పడేశారని ఆందోళన వ్యక్తం చేశారు. 1214 నెం సర్క్యులర్ ఇచ్చి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యకలాపాలను నిలిపివేశారని, 3 లక్షల మంది కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్స్‌ను అధికారంలోకి రాగానే పర్మిట్ చేస్తానని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక 6,700 మందిని మాత్రమే రెగ్యులర్ చేశారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమార కోటిన్నర మంది కార్మికుల్ని సర్వనాశనం చేయడంతో పాటు వారి బతుకులపై కొట్టారని అన్నారు. ఈ రాష్ట్రంలో కార్మికుల బతుకులు బాగుండాలి అంటే కార్మికులంతా ఏకతాటిపై నిలచి వైసీపీ ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించటానికి కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక సంఘాల నాయకులకు మాజీమంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో కార్మికులు, ప్రజలు అసంతృప్తి చెందారని, ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పొరేట్లకు దోడి పెడుతున్నారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుంటే మరోవైపు ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయని, ఇదే విధానాలను కొనసాగిస్తే రాష్ట్రం అదోగతి పాలువుతుందని, అందుకే జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కొల్లు రవీంద్ర కోరారు. ప్రజా ప్రభుత్వ వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, ఈ బృహత్తర కార్యంలో కార్మిక సంఘాలన్నీ ఎకతాటి పైకి వచ్చి ప్రభుత్వంపై పోరాటం చేయాలని మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు వ్యాఖ్యానించారు. కార్మికుల సత్తా ఏంటో ఈ ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక ఒక కార్మిక వర్గం మాత్రమే కాదు అన్ని రంగాలు కుదేలు అయ్యాయి అని అన్నారు. అన్నా క్యాంటీన్ లు అపేయటం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఉప సభాపతి బూరగడ్డ వేద వ్యాస్ వ్యాఖ్యానించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మికులు అనేక కష్టాలు పడుతున్నారని, అవితొలగిపోవాలంటే వైసీపీ ప్రభుత్వం గద్దె దిగిపోవాలని టీఎన్ టీయూసీ జోన్ 3 కో ఆర్డినేటర్ రేంటపల్లి శ్యామ్ వ్యాఖ్యా నించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ నేతలపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తూ నిరసన



- పలమనేరులో నల్ల బ్యాడ్జిలు ధరించి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ
- వైసీపీ ప్రభుత్వంలో ఏపీ రాష్ట్రం బీహార్‌ను తలపిస్తుంది

పలమనేరు (చైతన్యరథం): పుంగనూరు ఘటనకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నేతలపై పోలీసుల అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఖండిస్తూ పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నల్ల బ్యాడ్జిలు ధరించి శాంతియుతంగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఏ రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతును నొక్కాలని పనిగా పెట్టుకుని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అప హస్యం చేస్తున్నారన్నారు. ప్రజా సమస్య లపై పోరాడే నాయకులను ఎక్కడికక్కడ అణిచివేసేం దుకు కుట్రలకు తెర లేపుతూ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అక్రమం గా అరెస్టు చేయడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచ కాలతో వైకాపా ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం బీహార్‌ను మించి పోతుందని ఇది భావి తారాల భవిష్యత్తును నిర్ణయిస్తుంద న్నారు. చిత్తూరు జిల్లాలో రామచంద్రారెడ్డి ప్రోద్బలం తోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయ న్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాం లో ఏ ఒక్క అమాయకుల పైనైనా అక్రమ కేసులు పెట్టిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలను పోలీసు లు సైతం ప్రోత్సహించడం మంచిది కాదని హితవు పలికారు. ఇకనైనా అక్రమ కేసులు, అరెస్టులను పక్కనపెట్టి అభివృద్ధి పై దృష్టి సాధించాలని తిరిగి పునరా వృతమైతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లె, గంగవరం, పెద్ద పంజాణి, పలమనేరు రూరల్ పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, సోమశేఖర్ గౌడ్, అనంద్, నాగరాజు రెడ్డి మదన్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో గిరిజన దళితులపై కొనసాగుతున్న దాడులు

**- దళిత ద్రోహి జగన్ రెడ్డి అంటూ మండిపడ్డ ఎస్టీ సెల్ నేత మేద రవికుమార్**



కడప (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుంచి గిరిజనులపై భారీ ఎత్తున దాడులు జరుగుతున్నాయని, 2019 నుంచి 2021 వరకు 1011 మంది గిరిజనులపై దాడులు జరిగితే... 6035 మంది దళితులపై దాడులు జరిగాయన్నారు. దళితలపై లేని ప్రేమను నటిస్తున్న జగన్... దళిత జాతిని కేవలం ఓటు బ్యాంకు కోసమే ఉపయోగించుకోవడం దుర్మార్గమని కడప ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేద రవికుమార్ వ్యాఖ్యానించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షే పథకాలు తొలగించి జగన్ ... దళిత ద్రోహిగా మిగిలిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి రవినాయక్, కడపనగర ఎస్టీసెల్ అధ్యక్షుడు మునాది భాస్కర్, కమలాపురం నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు దర్బార్ నాయక్, ఎస్సీ సెల్ తెలుగు యువత విభాగం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మడకశిర నియోజకవర్గంలోనే రాళ్లపల్లి డ్యామ్, కొల్లాపూరమ్మ ప్రాజెక్టు, గుడిబండలో అర్ధాంతంగా నిలిచిపోయిన గురుకుల పాఠశాలను పరిశీలించిన నియోజకవర్గం ఇంచార్జ్ టిక్. పార్థసారథి ఉమ్మడి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు

## అగ్నిప్రమాదం బాధాకరం..!

- రైతులు, పండ్ల వ్యాపారులకు కోలుకోలేని దెబ్బ
- పన్నులు వసూలు చేస్తారు.. సౌకర్యాలు కల్పించ లేని అధికారులు
- కలెక్టర్ బాధితులకు న్యాయం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



నంద్యాల (చైతన్యరథం) : నంద్యాల కూరగాయల మార్కెట్లో జరిగిన అగ్నిప్రమాదం బాధాకరమని,రైతులు,పండ్ల వ్యాపారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. ఉదయం మార్కెట్లో జరిగిన ప్రాంతాల్లో పర్యటించారు. ప్రమాదం జరిగినా సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు రైతులవద్ద భారీ స్థాయిలో పండ్లు కొనుగోలు చేసి వ్యాపారాలు చేసేవారన్నారు. అకస్మాత్తుగా జరిగిన అగ్ని ప్రమాదంలో పండ్లతో పాటు వాహనాలు పూర్తిగా కాలిపోయాయన్నారు. ఈ ప్రమాదంలో దాదాపు లక్షల్లో ఆస్తి నష్టం జరిగిందని అన్నారు. మున్సిపాలిటీ కి లక్షల్లో బాకాయిలు కడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని వారు ఆరోపించారు. కోటి రూపాయలతో కట్టిన షెడ్డు నిరుపయోగంగా మారిందని అన్నారు. మార్కెట్‌కు రోజు ఎందరో వస్తున్నా ఎక్కడా అగ్నిమాపక నిభందనలు లేవన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ పర్యటించారు కానీ నేటికీ ప్రభుత్వ సహాయం అందించలేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే బాదితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్రూట్ మార్కెట్ వ్యాపారస్తులు అల్తాఫ్,షనూర్,బాషా భాయ్, అర్షద్ భాయ్,నూర్,అన్వర్, అయుబ్, మాహబూబ్ బాషా ,కలాం మరియు టీడీపీ నాయ కులు మనియార్ ఖలీల్, వినయ్ ,దస్తగిరి, అమిదెలా చందు, నాగార్జున, జె.పి.మస్తాన్, అమీర్, అఫజల్ , సర్దార్, నజీర, సుబ్బారాయుడు,పల్లె వెంకట సుబ్బయ్య, వారీస్, అలీ, బుజ్జి, చెన్నం శెట్టి శ్రీనివాసులు,చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి రంగం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు : బి.కే పార్థసారథి



పెనుగొండ (చైతన్యరథం): సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా మడకశిర నియో జక వర్గంలోని రత్నగిరి ప్రాజెక్టును స్థానిక నేతలతో కలిసి టీడీపీ నేత బి.కే పార్థసారథి సందర్శించారు. వైసీపీ నాలుగేళ్ల పాలన లో రాష్ట్రం సర్వనాశమైందని, ప్రాజెక్టులు గాలికొదిలేసిన జగన్... సాగునీటి రంగం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

## చేనేత విభాగం ఆధ్వర్యంలో నేతన్న దంపతులకు సన్మానం

- ఘనంగా సన్మానించిన తెదేపా నాయకులు



ధర్మవరం (చైతన్యరథం): అంతర్జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మవరం పట్టణ తెదేపా చేనేత నాయకుల అధ్వర్యంలో పి.ఆర్.టి వీధిలోగల సీనియర్ చేనేత కార్మికులైన వేల్పుల భాస్కర్ వయస్సు 75, వేల్పుల భాగ్యలక్ష్మి వయసు 68 లను దుష్యాలువతో తెదేపా చేనేత విభాగం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత దంపతులతో కేక్ కట్ చేసి చేనేత కార్మికులకు తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా తొగట సాధికారిక అధ్యక్షులు పరిసే సుధాకర్,మాదన సుబ్బయ్య,ఓంప్రకాష్ బీరే శ్రీనివాసులు, జయలక్ష్మి,దాసరి శ్రీనివాసులు,గుద్దిటి అనిల్,గొరిగెకేశవ, తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్

- చంద్రబాబు పర్యటను అడ్డుకోవడం పిరికిపంద చర్య
- అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టులు మొదలుపెడితే ధ్వంసం చేసిన వైసీపీ
- టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయడం దారుణం
- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం) : ఏపిలో జగన్‌రెడ్డి ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ.. 40 ఏళ్ల చరిత్ర కలిగిన నారా చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డు కోవడం పిరికిపందల చర్య అని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం, అక్కిరెడ్డిగూడెం గ్రామంలో రెండవ రోజు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో మొదలు పెట్టిన అన్ని ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందన్నారు. వాటిని ప్రపంచానికి చూపేందుకు వస్తున్న చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడం దారుణమని, తెదేపా శ్రేణులపై వైకాపా శ్రేణుల దాడి ఒక పథకం ప్రకారం పోలీసుల అండ దండలతోనే జరిగిందన్నారు. పుంగనూరులో పోలీసులు పెద్దిరెడ్డి కనుసన్నల్లో పనిచేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చన్నారు. జడ్ ప్లస్ కేటగిరీ కలిగిన చంద్రబాబు పర్యటన మార్గంలో పోలీసులు లారీని అడ్డంపెట్టి రాకుండా ఆపడం ఒక అనాగరిక చర్య అని అన్నారు. గతంలో చంద్రబాబు నూజివీడు పర్యటన సమయంలో కూడా ఇదే విధంగా పోలీ సులు చంద్రబాబుకు అడ్డంకులు సృష్టించార న్నారు. వైకాపా శ్రేణులకు పోలీసులు సహకరించ డం, తిరిగి తెదేపా కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డిని న్యాయస్థానం ముందు దోషిగా నిలబెడతామన్నారు. అదేవిధంగా అధికార పార్టీ కార్యకర్తలుగా తొత్తులుగా వ్యవహరిస్తున్న కొందరు పోలీస్ అధికారులకు సరైన రీతిలో బుద్ధి చెబుతా మన్నారు. చంద్రబాబు యాత్రకు తగిన బందోబస్తు కల్పించాలని ముందుగానే డీజీపీకి లేఖ రాశామని, జెడ్ ప్లేస్ కేటగిరి భద్రత ఉన్న నారా చంద్రబాబు నాయుడు పర్యటన యాత్రలోకి వైసిపి జెండాలతో వైసిపి కార్యకర్తలు ఎలా వచ్చారన్నారు. తెదేపా హయాంలో ఎంతో మంది పాదయాత్ర చేశారని, ఇలాంటి ఘటనలు ఎప్పుడూ జరగలేదన్నారు. మీ దాడులకు భయపడేది లేదని, ఇంతకి రెండింతలు ఉత్సాహం గా తెదేపా కార్యకర్తలు పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అంటేనే ఇరిటేట్ అవుతున్న జగన్..

- పేరు మార్చడం తప్ప ముక్త్యాల ప్రాజెక్ట్ కు చేసిందేమీ లేదు
- ఇంచార్జి వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): ప్రాజెక్టుల పేర్లు మార్చడం, కూల్చడం తప్ప ఇంకేమీ తెలియని దిక్కుమాలిన వ్యక్తి పాలనలో రాష్ట్రం నాశనం అయిపోయిందని, ముక్త్యాల ప్రాజెక్టు పేరు మార్చిన జగన్‌రెడ్డి నాలుగేళ్ల ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయాడని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. దాదాపు 38 వేల ఎకరాలకు సాగునీరు, జగ్గయ్యపేట పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రాజెక్టును పూర్తి చేయడంపై స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కనీస శ్రద్ధ పెట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలపై చిత్త శుద్ధిలేని చెత్త పాలకులుగా నిలిచిపోయారు. రైతుల కష్టాలు వారి కడగండ్లు కనిపించడం లేదా? కాంట్రాక్టర్లకు దగా చేస్తున్నాడు. రైతులకు ద్రోహం చేశారు. ఇలాంటి వ్యక్తులు ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండే కనీస అర్హత లేదు. సామినేని ఉదయభానుకి ఏ మాత్రం బుద్ధి ఉన్నా ముక్త్యాల ప్రాజెక్ట్ పూర్తి చేయాలని సవాల్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు నెట్టెం రఘురాం, మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షులు కొనకళ్ల నారాయణ, జగ్గయ్యపేట ఇంచార్జ్ శ్రీరామ్ తాతయ్య, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గుడివాడ ఇన్ చార్జ్ మాజీ మ్మెల్యే రావి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరు ఘటనలో పోలీసులు తీరు అత్యంత బాధాకరం..!

- టీడీపీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యంనాయుడు ధ్వజం



పుంగనూరు (చైతన్యరథం): పుంగనూరు ఘటనలో పోలీ సులు ప్రవర్తించిన తీరు అత్యం త బాధాకరమని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు పేర్కొన్నారు. సోమ వారం చంద్రగిరిలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అగష్టు 4వ తేదీన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు పర్యటన కోసం వస్తుండగా వైసీపీ నాయకులు అడ్డుకోవడానికి ప్రయత్నించారని అన్నారు. పోలీసులు కూడా టీడీపీ నాయకులను అనుమతించకుండా బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకున్నారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా లాఠీ ఛార్జ్ చేయడంతో టీడీపీ నాయకులు తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. ఈ ఘటనలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయన్నారు.

అయితే పోలీసులపై దాడి చేశారంటూ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పుంగనూరు ఇన్చార్జ్ చల్లా బాబుతో పాటు సుమారు 100కి పైగా తెలుగుదేశం పార్టీ నాయకులపై చిత్తూరు జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. హింసకు ప్రేరేపించిన వైసీపీ నాయకులు ఒక్కరిపై కూడా కేసు నమోదు చేయకపోవడం శోచనీయమన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి మీరిచ్చే గౌరవం ఇదేనా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని, ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఖచ్చితంగా వస్తుందన్నారు. అక్రమ కేసులు నమోదు చేసిన అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలి

- శ్రేణులకు కోవెలమూడి రవీంద్ర పిలుపు

గుంటూరు (చైతన్యరథం) : మహానాడు వేదికగా రూపొందించిన టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని శ్రేణులకు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర పిలుపునిచ్చారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి అధ్వర్యంలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమా వేశం నిర్వహించారు. టీడీపీ అధ్వర్యంలో చేపట్టిన మహాశక్తి పథకాల తీరును మహిళలకు వివరించాలన్నారు. వైసీపీ ప్రభు త్వంలో నష్టపోయిన ప్రతి ఒక్కరి కి టీడీపీ అధికారంలోకి వస్తే రెట్టించిన లబ్ధి కలుగుతోందని నియోజకవర్గ పరిశీలకులు కనకాచారి వ్యాఖ్యా నించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో దాసరి జ్యోతి,తల్లం శేఖర్, అబ్దుల్ రహీం, దర్శనపు యాకోబు, ధర్మతేజ, చెంబేటి బాబు, మణికుమారి, ప్రభుదాసు, వెంకట సాయి, గంట మౌళిక, ఆంజనేయులు, కరీమ్, బుజ్జి, తదితరలు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టీడీపీలో చేరిన యువత



కదిరి (చైతన్యరథం): కదిరి పట్టణం అడపాలవీధికి చెందిన సుమారు 50 మంది యువత వైసీపీ నుంచి నియోజకవర్గ టీడీపీ నేత కందికుంట వెంకటప్రసాద్ అధ్వర్యం లో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కుందికుంట పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నాగేంద్ర, కొమ్మినేని గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ మృతితో.. కుటుంబ పెద్దను కోల్పోయాం

- ఆయన ఉద్యమ స్ఫూర్తి మాతో ఎప్పుడూ ఉంటుంది
- తన నివాసంలో గద్దర్ కు శ్రద్ధాంజలి ఘటించిన పరిటాల సునీత



అనంతపురం (చైతన్యరథం): ప్రజా గాయకుడు గద్దర్ అన్న మృతితో మా కుటుంబ పెద్దను కోల్పోయామన్న బాధ కల్గుతోందని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలో తన నివాసంలో గద్దర్ మృతిపై శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గద్దర్ లాంటి గొప్ప వ్యక్తి మృతి ఎంతో మందికి తీరని లోటని.. కానీ మా కుటుంబానికి అది ఇంకా ఎక్కువగా ఉంటుందన్నారు. పరిటాల రవి బ్రతికి ఉన్న రోజుల్లో గద్దరన్న గురించి చాలా గొప్పగా చెప్పేవారన్నారు. మాకు ఏ కష్టం వచ్చిన ఆయనతో పంచుకున్న రోజులు ఉన్నాయన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- గుంటూరులో మహాశక్తి చైతన్య యాత్ర చేపట్టిన తెలుగు మహిళలు



గుంటూరు (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మహాశక్తి పథకంలోని అంశాలు మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఇ మహిళా అధ్యక్షురాలు దాసరి జ్యోతి వ్యాఖ్యానించారు. సోమవారం మహాశక్తి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక 23వ డివిజన్లో ఇంటింటికి తిరిగి మహాశక్తి పథకాలను వివరించారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం కింద 15,000 రూపాయలు, దీపం పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు అలానే ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లామ్ వర్ధనరావు, నేపాక పద్మ, గంట మౌలిక, విజయలక్ష్మి, ప్రమీల, శోభారాణి, బుజ్జి, కరీమున్నీసా, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## చేతగాని అసమర్థ పాలన చేస్తున్న జగన్‌రెడ్డి

- రంగులు వేసి రిబ్బన్ కటింగ్ చేస్తే జనాలు నమ్మరు
- మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



అమలాపురం (చైతన్యరథం): ప్రభుత్వం వచ్చి నాల్గేళ్ళు గడుస్తున్న చల్లపల్లి గ్రామంలో కాపు కళ్యాణ మండపం పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం జగన్‌రెడ్డిదని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఎద్దేవా చేస్తూ సెల్ఫీ చాలెంజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి స్టేట్ పార్టీ అబ్జర్వర్ పేచ్చేట్టి బాబు పాల్గొన్నారు. ఆనందరావు మాట్లాడుతూ.. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామములో కోటి రూపాయలతో కాపు కల్యాణ మండపం ఏర్పాటు చేసి ఒక స్లాప్ వేసి రెండో స్లాప్ వేసేసరికి గవర్నమెంట్ మారడం జరిగింది. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్ళు అవుతున్న అసలు ఇప్పుడుకి ఒక మెట్టు ల్యాండ్ గిని, రెండో స్లాప్ గాని, టైల్స్ గాని అసలు ఏ ఒక్క పనిచేయకుండా ఇప్పుడు రంగులు వేసి బిల్లులు తెచ్చుకుంటున్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో మొత్తం పూర్తి అయిపోవాలి. అలా చేయకుండా ఇప్పుడు వచ్చి రంగులు వేసి రిబ్బన్ కటింగ్ చేస్తే జనాలు ఎవరు నమ్మడానికి సిద్ధంగా లేరని తెలియ చేస్తూ ఈ రోజు సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పేచ్చేట్టి చంద్రమౌళి, బొర్రా ఈశ్వరావు, పాలాముారి పోలమరి ధర్మపాల్, దంగేటి రవీం ద్రనాథ్, తదితరు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం... ప్రజాగళంగా ముందుకు సాగుతుంది

- మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం) : పల్నాడుజిల్లా, మాచర్ల నియోజకవర్గంలో లోకేశ్‌బాబు పాదయాత్రకు అడుగడుగునా నీరాజనాలతో జనం బ్రహ్మరథం పడుతున్నారని.. వేలాదిగా తరలి వచ్చిన యువత నినాదాలతో యువగళం.. యువ'గర్జన'ను తలపిస్తోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కారంపూడి గ్రామం వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో కలిసి లోకేశ్‌తో ప్రత్తిపాటి పాదయాత్రలో పాల్గొన్నారు. యువగళం పాదయాత్రకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ప్రత్తిపాటి అధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పల్నాడు జిల్లాలోకి ప్రవేశించిన దగ్గర నుంచి ప్రత్తిపాటి లోకేశ్ వెంటే ఉండి పాదయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోందని అన్నారు. తెలుగు తమ్ముళ్ల తోడుగా లోకేశ్ యువగళంతో పల్నాడు ప్రాంతం పులకించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దారి పొడవునా వివిధ వర్గాల ప్రజలు, దళితులు, రైతులు లోకేశ్‌బాబు వద్దకు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువత ఘనస్వాగతం పలుకుతున్నారని.. లోకేశ్‌ను ఆప్యాయంగా పలకరించేందుకు.. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు. బాధితుల కష్టాలను సావధానంగా వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# కార్మికులకు ఉపాధి లేకుండా చేసిన జగన్ ప్రభుత్వం

- 10వ డివిజన్లో మహాశక్తి ప్రచారంలో కార్పొరేటర్ దేవినేని అపర్ణ



విజయవాడ (చైతన్యరథం) : జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని అన్ని రంగాల్లోని కార్మికులకు ఉపాధి లేక అవస్థలు పడుతున్నారని కార్పొరేటర్ దేవినేని అపర్ణ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశానుసారం సోమవారం ఉదయం 10వ డివిజన్లోని న్యూ పీఅండ్‌టి కాలనీలో మహాశక్తి వాహనం ద్వారా ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికి తెలుగుమహిళా విభాగం సభ్యులు వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేసి తెలియజేశారు. దేవినేని అపర్ణ మాట్లాడుతూ... వైఎస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు పనులు లేక జీవనోపాధి కష్టంగా మారిందన్నారు. ఇసుక కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేవన్నారు. అమరావతి రాజధాని తరలింపు కారణంగా విజయవాడ నగరానికి వచ్చే వారి సంఖ్య భారీగా తగ్గిందని, దాని వల్ల వ్యాపారాలు, ఆటో, అద్దె కార్లకు కిరాయిలు లేక వారి జీవనోపాధి కూడా కష్టంగా మారిందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తాపీ మేస్త్రీగా పనులు చేయించి రోజుకు రూ. 1000లు ఇంటికి తీసుకువెళ్ళే వ్యక్తి... జగన్మోహన్రెడ్డి హయంలో రోజువారి కూలీ డబ్బుల కోసం పనులు వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రాష్ట్రం తిగిరి గాడిలో పడాలంటే తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి ఉషా రాణి, కొలసాని నాగమణి, సలిమిశెట్టి రాజామణి, అరె మాధవి, దుర్గారాణి, చంద్ర లీల, శ్రీదేవి, అనిత, రోజా రాణి, వరలక్ష్మి, ప్రమీల, రజిని, షేక్ షకీల బేగం, మార్తాని సూర్య కుమారి, మట్టపర్తి వరలక్ష్మి, సుగసాని రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరు దాడిని ఖండిస్తూ జీడీ నెల్లూరులో క్యాండిల్ ర్యాలీ



జీడీనెల్లూరు (చైతన్యరథం): ఈ నెల4వ తేదిని పుంగనూరులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శనకు వెళ్తున్న సమయంలో పుంగనూరులో జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ జీడీ నెల్లూరులో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ థామస్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యాంగం నడుస్తోందని ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతలు కాపాడటంలో వైసీపీ పూర్తి విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్ఎస్ఎన్ చారిటీస్ భూములు కొట్టేస్తున్న ద్వారంపూడి

- చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన టీడీపీ నేత వనమాడి కొండబాబు
- జిల్లా కలెక్టర్, ఎండోమెంట్స్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



కాకినాడ (చైతన్యరథం) : విద్యాదాత శ్రీ మల్లాడి సత్య లింగ నాయకర్ చారిటీస్‌కు చెందిన భూములను వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తన బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. మల్లాడి సత్యలింగ నాయకర్ చారిటీస్ కు చెందిన భూములపై బహిరంగ వేలాన్ని నిర్వహించడం నిలుపుదల చేసి దాత ఆశయాల మేరకు సంస్థ భూములను విద్యకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కొండబాబు కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్, ఎమ్ఎస్ ఎన్ చారిటీస్ కార్యనిర్వాహక అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... బావితరాల విద్యార్థుల భవిష్యత్తు కొరకు మహనీయులు విద్యాదాత శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్, శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ చారిటీస్ సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించే విధంగా అనాడు భూములు కేటాయించడం జరిగిందన్నారు.

మల్లాడి సత్య లింగ నాయకర్ చారిటీస్ కు చెందిన 8 ఎకరాల భూమి ఆక్రమణలకు గురి కాగా, ఆక్రమణల నుండి భూమిని కాపాడి క్రీడా రంగం లో విద్యార్థులు రాణించే విధంగా విద్యా దాత ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో 2019 సం.లో శ్రీ మల్లాడి సత్యలింగ నాయకర్ చారిటిస్ స్టేడియం క్రీడా ప్రాంగణం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఎండోమెంట్స్ అధికారులు, ఎమ్ఎస్ ఎన్ చారిటీస్ సంస్థకు చెందిన స్థలాలు భూములను ఆక్షన్ ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే చర్యలను నిలుపుదల చేసి దాత ఆశయాలకు అనుగుణంగా విద్యకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేపట్టి ఎమ్ ఎస్ ఎన్ చార్టీస్ భూములను కాపాడాలని కోరారు. ఈ కార్యక్ర మంలో చింతా పేర్రాజు, దండు ప్రోలు నాగబాబు, రేకాడి లోవరాజు, మల్లాడి రాజు, తుమ్మల రమేష్, గదులు సాయిబాబా, పిర్ల లక్ష్మీ ప్రసన్న, ఒమ్మి బాలాజీ, పసగడుగుల శేషగిరిరావు, సయ్యద్ అలీ, గద్దం పూర్ణ చంద్రశేఖర్, తాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పాకిస్థాన్‌లో రైలు ప్రమాదం

**- 30 మంది మృతి, 80 మందికి గాయాలు -**

కరాచీ: పాకిస్థాన్‌లోని షహీద్ బెనజీర్‌బాద్ జిల్లాలో ఘోర రైలు ప్రమాదం 30 మంది మృతి, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరిలించారు.

పాకిస్థాన్‌లోని కరాచీ నుంచి అబోటాబాద్‌కు వెళ్తున్న హజారా ఎక్స్‌ప్రెస్ రైలు షహీద్ బెనజీర్‌బాద్ జిల్లాలోని నవాబ్‌షా ప్రాంతంలో ప్రయాణిస్తుండగా పట్టాలు తప్పి ఈ ప్రమాదం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హజారా ఎక్స్‌ప్రెస్‌లోని 10 బోగీలు బోల్తా పడ్డాయి. ఈ ప్రమాదంలో 22 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ఈ పరిస్థితిలో ఆస్పత్రిలో చేరిన వారిలో మరికొంత మంది చికిత్స పొందుతూ మృతి చెందడంతో మృతుల సంఖ్య 30కి చేరింది. రైలు ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# 205 అడుగుల ఎత్తులో ఆగిన రోలర్ కోస్టర్



అమెరికాలోని ఒహియో రాష్ట్రంలో ఓ రోలర్‌కోస్టర్ 205 అడుగుల ఎత్తులో అకస్మాత్తుగా ఆగిపోయింది. సరదాగా రైడ్ ఎంజాయ్ చేద్దామని ఎక్కినవారు భయంతో బిక్క చచ్చిపోయారు. శాన్‌డస్కీలో అమ్యూజ్‌మెంట్ పార్క్‌లో జరిగిందీ ఘటన. సాంకేతిక కారణాలతో ఆగిపోయిన రోలర్‌కోస్టర్‌ను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో పైన చిక్కుకున్న వారిని ఇతర పద్ధతుల ద్వారా జాగ్రత్తగా కిందికి దింపారు. ఈ ఘటనలో అందరూ క్షేమంగా ఉండడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# ఇమ్రాన్‌ను మరో జైలుకు మార్చండి.. హైకోర్టులో పిటిషన్

ఇస్లామాబాద్: తోషాఖానా కేసులో జైలుకెళ్లిన పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను మరో జైలుకు తరలించాలని పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ డిమాండ్ చేసింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని అటాక్ జైలు నుంచి రావల్పిండిలోని అడియాలా జైలుకు తరలించాలని ఇస్లామాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అతని గత నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సదుపాయాలు ఉన్న అడియాలా జైలుకు తరలించాలని విజ్ఞప్తి చేసింది. దీంతోపాటు కుటుంబ సభ్యులు, న్యాయవాదులు, వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ ఫైసల్ సుల్తాన్‌ను తరచూ



ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతించాలని కోరారు. పార్టీ అధ్యక్షుడిగా న్యాయవాదులు, కుటుంబ సభ్యులతో సంప్రదింపులు జరిపే హక్కు ఆయనకు ఉందన్నారు.

ఇమ్రాన్ ఖాన్ సంపన్న కుటుంబంలో పుట్టి, విదేశాల్లో చదువుకుని, పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా పనిచేసి దేశానికి పేరు తెచ్చారని గుర్తు చేసింది. తన సామాజిక, రాజకీయ హోదాను దృష్టిలో ఉంచుకుని జైలులో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# రష్యా ఎయిర్‌పోర్ట్‌పై ఉక్రెయిన్ దాడి భగ్నం

మాస్కో: రష్యా ఎయిర్‌పోర్ట్ లక్ష్యంగా ఉక్రెయిన్ చేపట్టిన డ్రోన్ దాడిని రష్యా బలగాలు భగ్నం చేశాయి. మాస్కోకు 15 కిలోమీటర్ల దూరంలోని నుకొవొ ఎయిర్‌పోర్ట్ టార్గెట్‌గా ఉక్రెయిన్ డ్రోన్ దాడికి యత్నించింది. మాస్కో శివార్లలో ఎయిర్ డిఫెన్స్ ఈ డ్రోన్‌ను ధ్వంసం చేయడంతో ఎయిర్‌పోర్ట్‌కు పెనుముప్పు తప్పింది.



ఉక్రెయిన్ సేనలు ఇటీవల మాస్కోపై డ్రోన్లతో దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడిలో పాక్షికంగా భవనాలు దెబ్బతిన్నాయి. మాస్కో వెలుపల రెండు డ్రోన్లను కూల్చివేసి, మూడోదాని సిగ్నల్‌ను స్తంభింపజేశామని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపారు. ఉక్రెయిన్‌లోని ఖర్కీవ్ ప్రాంతంలో రష్యన్ దాడుల్లో ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. రష్యా అణిచివేత ధోరణిని ఈ యుద్ధ నేరాలు బహిర్గతం చేస్తున్నాయని ఆయన అన్నారు. మాస్కో ఎయిర్‌పోర్ట్‌పై డ్రోన్ దాడి గురించి ఉక్రెయిన్ అధికారులు స్పందించలేదు.

తమపై ఇటీవల ఉక్రెయిన్ వరుస దాడులు చేస్తుండడంతో రష్యా దాడుల తీవ్రతను మరింత పెంచింది. ఇటీవల నల్ల సముద్రంలో రష్యా యుద్ధనౌక సహా ఇంధన ట్యాంకర్‌ను డ్రోన్‌తో ఉక్రెయిన్‌పై పేల్చిసింది. దీనికి పుతిన్ సైన్యం ప్రతీకారం తీర్చుకుంటోంది. ఉక్రెయిన్‌పై కొద్ది రోజుల నుంచి వరుసగా క్షిపణి దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తోంది. కీవ్, లివివ్ నగరాలకు మధ్యనున్న స్టారోకోస్టియాంటినివ్ పై మాస్కో దళాలు భారీ దాడులు చేశాయన్నారు.

# కుప్పకూలిన చైనా విమానం.. ఇద్దరు పైలట్లు మృతి

**- శ్రీలంక వైమానిక దళ శిక్షణలో ఈ ఘటన -**



కొలంబో: చైనా తయారు చేసిన వస్తువులకు గిరాకీ ఎక్కువ. ఎందుకంటే అవి చౌకగా ఉంటాయి. అందుకే వాటికి జనం పోటెత్తారు. అయితే చైనాలో తయారైన విమానాలు కూడా తక్కువ ధరకే లభిస్తున్నాయి. ఖర్చుతో పాటు నాణ్యత కూడా తక్కువ. కానీ కొద్ది మంది మాత్రమే దీనిని గుర్తిస్తారు. అయితే చైనా తయారు చేసిన పీటీ-6 విమానాలను శ్రీలంక కొనుగోలు చేసింది. వారు పైలట్‌లకు శిక్షణ ఇస్తారు అంతే. ఇటీవల ట్రింకోమలీలో పిటీ-6 విమానం కూలి ఇద్దరు పైలట్లు మరణించారు. సోమవారం ట్రింకోమలీలో చైనా తయారు చేసిన శ్రీలంక విమానం పిటీ-6 కూలిపోవడంతో ఇద్దరు ట్రైనీ పైలట్లు మరణించారని వైమానిక దళ ప్రతినిధి తెలిపారు. ఎయిర్ ఫోర్స్ అకాడమీ నుంచి టేకాఫ్ అయిన తర్వాత శిక్షణ సమయంలో పీటీ-6 విమానం కూలిపోయిందని గ్రూప్ కెప్టెన్ దుషన్ విజేసింగ్ తెలిపారు. చనిపోయిన పైలట్ల మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న శ్రీలంక ప్రభుత్వం.. లోతుగా దర్యాప్తు చేస్తామని తెలిపింది. విచారణ కోసం వైమానిక దళ కమాండర్ మార్షల్ ఉదేని రాజపక్సే నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు కమిటీని నియమించినట్లు విజేసింగ్ తెలిపారు. శ్రీలంకలో కొత్త పైలట్లకు శిక్షణ ఇవ్వడానికి పిటీ-6 విమానాలను ఉపయోగిస్తారు.

# ఆఫ్రికాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొరాకో: ఆఫ్రికాలోని మొరాకో దేశంలో అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మొరాకోలోని అజిలాల్ సెంట్రల్ ప్రావిన్స్‌లో జరిగిన అత్యంత ఘోరమైన రోడ్డు ప్రమాదంలో 24 మంది మృతి చెందారని అధికారులు వెల్లడించారు. డెమ్నాట్ పట్టణంలోని వీక్లీ మార్కెట్‌కు ప్రయాణీకులను తీసుకెళ్తున్న మినీబస్సు బోల్తా పడడంతో వారు మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. విచారణ ప్రారంభించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మొరాకో, ఇతర ఉత్తర ఆఫ్రికా దేశాల రోడ్లపై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మార్చి 11న బ్రాచౌవా పట్టణంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన తర్వాత వారి మినీబస్సు చెట్టును ఢీకొనడంతో ప్రజలు, ఎక్కువగా వ్యవసాయ కార్మికులు మరణించారని స్థానిక అధికారులు తెలిపారు. చాలా మంది పేద పౌరులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణించడానికి కోచ్‌లు, మినీబస్సులను ఉపయోగిస్తారు. గత ఏడాది అగస్టులో



మొరాకో ఆర్థిక రాజధాని కాసాబ్లాంకాకు తూర్పున బస్సు బోల్తా పడడంతో 23 మంది మరణించగా... 36 మంది గాయపడ్డారు.

# బంగ్లాదేశ్‌లో పడవ బోల్తా

**- ముగ్గురు చిన్నారులతో సహా 8 మంది మృతి**

ఢాకా: బంగ్లాదేశ్‌లోని పద్మా నది కొమ్మలో 46 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాలర్‌ను ఇసుకతో నింపిన ఓడ ఢీకొని బోల్తా పడిన ఘటనలో ముగ్గురు చిన్నారులతో సహా కనీసం ఎనిమిది మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. లౌహాజంగ్ ఫైర్ సర్వీస్ స్టేషన్ ఆఫీసర్ ఖైస్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం, మున్షిగంజ్ జిల్లాలో శనివారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగిందన్నారు. ఇప్పటి వరకు, మేము ఎనిమిది మంది వ్యక్తుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిలో నలుగురిని స్థానిక ఆసుపత్రికి పంపారు. ఒక చిన్నారితో సహా రెండు మృతదేహాలు నది ఒడ్డున ఉన్నాయి అని అన్నారు. ఆదివారం ఉదయం తప్పిపోయిన వారి కోసం అగ్నిమాపక, సివిల్ డిఫెన్స్ బృందం గాలింపు చర్యలు ప్రారంభించారు, పద్మా నదిలో బలమైన ప్రవాహాల కారణంగా తెల్లవారుజామున 2 గంటలకు నిలిపివేయబడింది అని చెప్పారు. మృతులను వెంటనే



గుర్తించలేకపోయారు అని అన్నారు. వీరిలో ముగ్గురు పిల్లలు, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. పోలీసులు మాట్లాడుతూ, సిరాజ్‌దిఖాన్ నుండి ప్రయాణీకులు పడవలో పగటిపూట విహారయాత్రకు వెళ్లారని నివేదించింది. వారు ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదం సంభవించిది అని అన్నారు. వారిలో ఎక్కువ మంది ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారని తెలిపారు. బంగ్లాదేశ్ దెల్టాయిక్ బంగ్లాదేశ్ అనేక వందల నదుల ద్వారా దాటుతుంది, అయితే బంగ్లాదేశ్‌లో ప్రతి సంవత్సరం వందలాది మంది ప్రజలు పడవ ప్రమాదాలలో మరణిస్తున్నారని అన్నారు.

# ఈ 48 నెలల్లో జగన్ రెడ్డి రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టైనా నిర్మించి ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చాడా?

# నువ్వా పోలవరం కట్టేది?

